1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం | మార్చి 27, 2025 | www.navatelangana.com

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

- యాంటీ నార్కోటిక్ ఉమ్మడి నిజామాబాద్ డీఎస్పి సోమనాథం

నవతెలంగాణ-బిచ్కుంద



స్టెరాయిడ్స్, మద్యం, ధూమపానం లాంటి వ్యసనాలకు యువత బానిస కావద్దని యాంటీ నార్కోటిక్ బ్యూరో ఉమ్మడి నిజామాబాద్ డీఎస్పి సోమనాథం అన్నారు. బిచ్కుంద మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాలలో బుధవారం డ్రగ్స్ రహిత సమాజమే తెలంగాణ ధ్యేయం అనే గోడ పత్రులను అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాల ఉచ్చులో పడి జీవితాలను తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అశోక్ యాంటీనార్కోటిక్ బ్యూరో సిఐ పూర్ణేశ్వర్, అధ్యాపకులు రఘునాథ్ సంజీవరెడ్డి విద్యార్థులు ఉన్నారు.

అనుమతుల్లేని కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కామారెడ్డి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా కొనసాగుతున్న కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ, బీవీఎం సంఘాల ఆధ్వర్యంలో బుధవారం జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలామ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏప్‌సెట్, నీట్ పేరిట కోచింగ్ సెంటర్లు నడుపుతూ ఒక్క విద్యార్థి నుంచి 45 రోజుల శిక్షణకు పదివేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మూదాం అరుణ్ కుమార్, బి వి ఎం రాష్ట్ర కార్యదర్శి జీవిఎం విఠల్, వినోద్, రాహుల్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తిపన్ను బకాయిలు చెల్లింపులకు వన్‌టైం సెటిల్‌మెంట్

- బకాయి వడ్డీలో 90 శాతం మాఫీ
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఆస్తి పన్ను బకాయిల చెల్లింపులపై రాయితీ సదుపాయాన్ని వర్తింపజేస్తూ ప్రభుత్వం వన్ టైం సెటిల్‌మెంట్ అమలు చేస్తోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఆస్తి పన్ను బకాయి ఉన్న వారు నిర్ణీత గడువు లోపు ఒకే విడతలో బకాయిలు చెల్లిస్తే, 90 శాతం వడ్డీ మాఫీ వర్తిస్తుందని అన్నారు. నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు జిల్లాలోని బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మాత్రమే వన్ టైం సెటిల్మెంట్‌ను ప్రభుత్వం అమలు చేయగా, ప్రజల నుండి వచ్చిన అభ్యర్థన మేరకు రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో అమలు చేయాలని ప్రభుత్వం ఉత్తరాలు జారీ చేసిందని అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్ను బకాయిలను ఈ ఏడాది ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు ఏక కాలంలో, ఒకే విడత కింద చెల్లిస్తే 90శాతం వడ్డీ మాఫీ వర్తిస్తుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆస్తి పన్ను బకాయి పడిన వారు ఈ నెల 31వ తేదీ లోపు చెల్లించి వడ్డీ రాయితీ వడ్డీ రాయితీ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ది పొందాలని హితవు పలికారు.



గడువులోపు వన్ టైం సెటిల్మెంట్ కింద ఆస్తి పన్ను బకాయిలు చెల్లించిన వారికే ఈ అవకాశం వర్తిస్తుందని అన్నారు. సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ ప్రజలను కోరారు. కాగా, వన్ టైం సెటిల్మెంట్ పథకం అమలులోకి రాకముందే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే మార్చి 2025 వరకు వడ్డీ, జరిమానాలతో కలిపి మొత్తం ఆస్తి పన్ను బకాయిలను చెల్లించిన పన్ను చెల్లింపుదారులకు, వారి భవిష్యత్తు చెల్లింపులలో రాయితీని సర్దుబాటు చేస్తారని కలెక్టర్ తెలిపారు.

లబ్ధిదారులకు మార్క్‌వుట్ ఇవ్వాలి

- ఇందిరమ్మ ఇండ్లపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్
- సకాలంలో పూర్తి చేసేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి

నవతెలంగాణ-కామారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

అర్హులైన నిరుపేద లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మార్క్‌వుట్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో గృహ నిర్మాణం, పంచాయతీ రాజ్, విద్యుత్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అర్హులైన నిరుపేద లబ్ధిదారుల జాబితాల ప్రతిపాదనల మేరకు మంజూరు ఉత్తర్వులు జారీచేయడం జరిగిందని, అట్టి నిర్మాణాలకు సిద్ధంగా ఉన్న లబ్ధిదారులకు మార్క్ అవుట్ ఇవ్వాలని ఆదేశించరు. ఇండ్ల నిర్మాణాలను త్వరగా చేపట్టాలని, బేస్ మెట్ వరకు ఇంటి నిర్మాణాలు జరిగిన వాటి వివరాలు యాప్ లో అప్ లోడ్ చేయాలని, అట్టి వాటికి ప్రభుత్వం నుండి లక్ష రూపాయలు మొదటి విడతలో ప్రభుత్వం నుండి నిధులు లబ్ధిదారునికి విడుదల చేయనున్నట్టు తెలిపారు.

ఇంకనూ ప్రారంభించని ఇండ్లను త్వరగా నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. లబ్ధిదారులను నిర్మాణాలకు ప్రోత్సహించాలని సూచించారు. ఇందిరమ్మ డేమో ఇళ్లను త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు. మండలాల వారీగా ఇంటి నిర్మాణా లపై పంచాయతీ కార్య దర్శులు, ఎంపీడీఓ లతో సమీక్షించారు. రెండు పడక గదుల నిర్మాణాల కాలనీల్లో నీటి సరఫరా, విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఆయా పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చందర్, హౌసింగ్ పి.డి. విజయపల్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పంచాయతీ రాజ్ ఈఈ దుర్గా ప్రసాద్, ఆంజనేయులు, మిషన్ భగీరథ ఇంజనీర్లు, డిప్యూటీ ఈ ఈ లు, ఎంపీడీఓ లు, తదితరులు పాల్గొన్నారు.

మాల్‌ప్రాక్టీస్‌కు తావివ్వొద్దు

- పది పరీక్ష కేంద్రానికి తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

మాల్‌ప్రాక్టీస్‌కు తావివ్వకుండా పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవునిపల్లి కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పలు తరగతి గదులను, చీఫ్ సూపరింటెండెంట్ గదులను పరిశీలించారు. అనంతరం చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటు అధికారులతో మాట్లాడుతూ.. పరీక్ష సమయానికి ముందే విద్యార్థులను నిశిత పరిశీలన చేసి కేంద్రం లోనికి పంపించాలని, మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడకుండా పరిశీలించాలన్నారు. కేంద్రంలో తాగునీరు, టాయిలెట్స్, మెడికల్ సదుపాయాలు, రవాణా వంటి వాటిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ వెంకటరమణ, డిపార్టుమెంట్ అధికారిని మేరీ వర్ధనం, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

గణితం పరీక్షకు 26 మంది గైర్హాజరు : డీఈవో

జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని జిల్లా విద్యాధికారి రాజు అన్నారు. బుధవారం మ్యాథమెటిక్స్ పరీక్షకు మొత్తం విద్యార్థులు 12579 గాను 26 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. సప్లమెంటరీ పరీక్షలు రాయవలసిన విద్యార్థులు 22 గాను 02 గైర్హాజరయ్యారని పేర్కొన్నారు.

పోడు భూముల రైతులకు
బ్యాంకు రుణాలు ఇవ్వాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతీరాం నాయక్

నవతెలంగాణ-కామారెడ్డి



వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం, గిరిజన సంఘం నాయకులు

పోడు రైతులకు తమ భూములపై బ్యాంకుల్లో రుణాలు ఇప్పించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతీరాం నాయక్ డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం, గిరిజన సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్‌గౌడ్ మద్దతు తెలిపారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలో పోడు రైతులకు 14,000 ఎకరాలు 9 వెలమంది రైతులకు పోడుపట్టాలి చ్చారని, కానీ వారికి బ్యాంకు రుణాలు ఇవ్వడం లేదన్నారు. వ్యవసాయం చేసుకోవడానికి రుణాలు అడిగితే ఇవ్వమని చెప్పారని, జిల్లా కలెక్టర్ స్పందించి పోడు రైతులకు అందరికీ క్రాప్‌లోన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణాలు ఇవ్వకపోతే జిల్లావ్యాప్తంగా పోడు రైతుల ఆధ్వర్యంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్‌గౌడ్ హాజరై మాట్లాడుతూ.. పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసామని ఈ పట్టాలను నిలబెట్టుకోవడానికి గిరిజనులు రైతులు ఐక్యంగా ఉద్య మాలు నిర్వహిం చాలన్నారు. కార్యక్ర మంలో లింబ్య నాయక్, వినోద్, బౌసింగ్ బలరాం, వసంతరావు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ సమైక్యకు ప్రథమ అవార్డు

నవతెలంగాణ-ఆర్మూర్

స్త్రీనిధిలో ఆర్మూర్ మండల మహిళా సమాఖ్యకు రాష్ట్ర స్థాయిలో ప్రథమ అవార్డు దక్కింది. హైదరాబాద్‌లో స్త్రీనిధి 12వ సర్వసభ్య సమావేశంలో ఆర్మూర్ మండల మహిళా సమాఖ్యకు స్త్రీనిధిలో ప్రతిభ కనబరిచ్చినందుకు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగ రాష్ట్ర స్థాయి అవార్డు ఏపీయం బొల్లం గంగారాం, మండల సమాఖ్య అధ్యక్షురాలు స్పందనలు అందుకున్నారు. ప్రథమ అవార్డు పొందడం పట్ల సంబంధిత అధికారులు హర్షం వ్యక్తం చేసినారు.



ఏపీఎం గంగారాం, సమాఖ్య అధ్యక్షులు స్పందనకు అవార్డు అందజేస్తున్న మంత్రి సీతక్క

పుట్టెడు దు:ఖంలో పది పరీక్షకు

- గుండెపోటుతో మరణించిన తండ్రి

నవతెలంగాణ-భిక్కనూర్



సత్యం(ఫైల్)



తండ్రి గుండెపోటుతో మృతిచెందగా.. పుట్టెడు దు:ఖం లో కూతురు పదో తరగతి పరీక్ష రాసింది. ఈ విషాదకర ఘటన కామారెడ్డి జిల్లా భిక్కనూర్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. భిక్కనూర్‌కు చెందిన బీబీపేట్ సత్యం(40) వెలుగు పత్రికలో రిపోర్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. కాగా మంగళవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. గత కొంతకాలంగా మీడియాలో పనిచేస్తూ అందరితో కలిసి మెలిసి తిరిగే సత్యం మరణ వార్తతో మండలంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు విషయం తెలుసుకుని సంతాపం తెలియజేశారు. సత్యం స్వగ్రామం మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం నస్కల్ గ్రామంలో అంత్రక్రియలు నిర్వహించగా భిక్కనూరు మండలం నుండి సన్నిహితులు అంత్రక్రియలకు హాజరై కుటుంబీకులను ఓదార్చారు.

అటు తండ్రి మరణం.. ఇటు పది పరీక్షలు

ఒకవైపు 10వ తరగతి పరీక్షలు మరోవైపు తండ్రి మరణంతో పుట్టెడు దు:ఖాన్ని దిగమింగుకొని సత్యం కూతురు కీర్తన.. బంధువుల ప్రోద్భలంతో బుధవారం ఉదయం గణితం పరీక్ష రాశారు. పరీక్ష రాసి వచ్చిన అనంతరం అంత్యక్రియలకు హాజరైయ్యారు.

పోక్సో కేసులో నిందితుడి అరెస్ట్

నవతెలంగాణ-గాంధారి

మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి ప్రేమ పేరుతో లైంగికదాడి చేసి వ్యక్తిపై పోక్సో కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ ఆంజనేయులు తెలపారు. ఆయన వివరాల ప్రకారం.. గాంధారి మండలంలోని ఓ గ్రామంలో మైనర్‌ను కన్నబోయిన వేణు అనే నిందితుడు ప్రేమిస్తున్నానని చెప్పి, ఆమెతో ఇష్టం లేకుండా బలవంతంగా, శారీరకంగా కలవడమే కాక ఎవరికైనా చెప్తే చంపేస్తానని బెదిరించడంతో బాలిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాసరావు ముందు నేరస్తుడై. కన్నబోయిన వేణును అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్టు తెలిపారు.

పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరితే అరెస్టు చేస్తారా..?

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీని అరెస్టు చేయడం సిగ్గుచేటు : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-కామారెడ్డి



పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అడిగిన సీపీఐ(ఎం) కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీని అరెస్టు చేయడం సిగ్గుచేటు అని ఆ పార్టీ కామారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొత్త నరసింహులు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడారు. రంగారెడ్డి జిల్లాలో పేద ప్రజలకు 2007లో ఇళ్ల స్థలాలకు పట్టాలిచ్చి వారికి ఆ స్థలం చూపించకుండా రామోజీ ఫిలిం సిటీకి వత్తాసు పలుకుతూ పేద ప్రజలకు ఇచ్చిన ప్రభుత్వ భూమిని రామోజీ ఫిలిం సిటీకి అప్పగించడంపై గతంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన 75 మంది పేద ప్రజలపై కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని అన్నారు. బుధవారం జాన్ వెస్లీ, పార్టీ జిల్లానాయకులతో 400 మంది పేద ప్రజలతో కలిసి వెళ్లి ఇదేంటి అని ప్రశ్నించిన ఆయన్ను అరెస్టు చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రభుత్వాలకు చేతకాకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీగా ప్రభుత్వ స్థలాలు గుర్తించి తామే పంపిణీ చేస్తామని మరోమారు హెచ్చరించారు.

ఇదే చివరి తడి.. పొదుపుగా వాడుకోవాలి

ఎస్సారెస్పీ ఎస్ఈ శ్రీనివాస్‌రావుగుప్త

నవతెలంగాణ-మెండోర



శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు కాకతీయ కాలువకు చివరి తడిగా సాగునీరు అందిస్తున్నామని, తర్వాత నీటని ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చే పరిస్థితి లేదని, కావున రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలన ప్రాజెక్టు సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీనివాసరావు గుప్తా తెలిపారు. బుధవారమిక్కడ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రణాళిక ప్రకారం కాకతీయ ప్రధాన కాలువ జోన్-2 ఆయకట్టుకు కాకతీయ కాలువ జోన్-1 , సరస్వతి కాలువ, లక్ష్మీ కాలువ, అలీ సాగర్, గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, సూక్ష్మ నీటిపారుదల లిఫ్ట్ స్కీముల ఆయకట్టుకు ఇదే చివరి తడిగా అందిస్తామని తెలిపారు. కాకతీయ కాలువ జోన్-1 ఆయకట్టుకు 09.04.2025 బుధవారం ఉదయం 6 గంటల వరకు , కాకతీయ ప్రధాన కాలువ జోన్-2 ఆయకట్టుకు ఏప్రిల్ 2న ఉదయం 6 గంటల వరకు మాత్రమే సాగునీరు ఇవ్వనున్నట్టు తెలిపారు. సాగునీటి వినియోగం తర్వాత ప్రాజెక్ట్ లో మిగిలే నీటిని నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల్, నిర్మల్ , ఆదిలాబాద్ జిల్లాల తాగునీరు కోసం వినియోగించుకునే విధంగా సహకరించాలని రైతులను కోరారు. కాకతీయ కాలువ లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందువల్ల , కాలువ దరిదాపుల్లోకి సామాన్య ప్రజలు ఎవరూ రావద్దని , ప్రమాదానికి గురికావద్దని విజ్ఞప్తి చేశారు.

ఒకే చోట రెండు ప్రమాదాలు

రాంగ్‌రూట్‌లో వచ్చి బైక్‌ను ఢీకొన్న బొలెరో విద్యార్థిని మృతి

ఆగిఉన్న ట్రాక్టర్‌ను ఢీకొన్న ఘటనలో మరో వ్యక్తి మృతి

నవతెలంగాణ-పిట్లం/నవీపేట్



తీవ్రంగా గాయపడి రోధిస్తున్న విద్యార్థిని విజయలక్ష్మి

నిజాంసాగర్ మండలం గడ్డెగుండు తండా మంగ్లూర్ గేటు వద్ద గల జాతీయ రహదారి 161పై బుధవారం ఒకే ప్రాంతంలో రెండు ప్రమాదాలు చోటుచేసుకోగా.. ఇద్దరు మృతిచెందిన విషాద ఘటనలు చోటుచేసు కున్నాయి. రాంగ్‌రూట్‌లో బొలెరో వాహనం వచ్చి బైక్‌ను ఢీకొనగా ఓ విద్యార్థిని మృతిచెందగా.. సాయంత్రం వేళ రోడ్డుపై ట్రాక్టర్ చెడిపోయి నిలిచిపోగా.. వెనుక నుంచి వచ్చిన బైక్ ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందాడు. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. పిట్లం మండలం కంబాపూర్ గ్రామానికి సాయిలు.. అల్లాదుర్గం రెసిడెన్షియల్ స్కూల్ నుంచి తన కూతురు విజయలక్ష్మి (12)ని ఇంటికి తీసుకువస్తున్నాడు. కాగా నిజాంసాగర్ మండలంలో హైవేపై మంగ్లూర్ గేట్ వద్ద బొలేరో వాహనం రాంగ్‌రూట్‌లో వచ్చి వీరి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో తండ్రీకూతుర్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. విజయలక్ష్మిని సంగారెడ్డిలో ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతిచెందింది. తండ్రిసాయిలును బాన్సువాడ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు.

చెడిపోయి నిలిచిన ట్రాక్టర్‌ను ఢీకొని..



కాగా గద్దె గుండు తండా మంగ్లూర్ గేటు వద్ద అదే ప్రాంతంలో ట్రాక్టర్ చెడిపోయి నిలిచిపోయింది. పిట్లం వైపు వెళ్తున్న ద్విచక్రవాహన దారుడు ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది. రాత్రి వేళ ఈ ఘటన చోటుచేసుకుంది. ఒకే ప్రాంతంలో రెండు ప్రమాదాలు జరిగి ఇద్దరు మృత్యువాత పడటంతో స్థానికంగా విషాదం నెలకొంది.

'మానవతా సదన్' చిన్నారులు
ఉన్నత స్థానాలకు ఎదగాలి

- అన్ని రంగాల్లో సత్తా చాటుతూ, ఇతరులకు ఆదర్శంగా నిలువాలి
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆకాంక్ష

నవతెలంగాణ-డిచ్‌పల్లి



కలెక్టర్‌ను సన్మానిస్తున్న సదన్ విద్యార్థులు

డిచ్‌పల్లి మండల కేంద్రంలోని ఘన్పూర్‌లోని మానవతా సదన్ చిన్నారులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని, అన్ని రంగాల్లో సత్తా చాటుతూ, ఇతరులకు ఆదర్శంగా నిలువాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆకాంక్షించారు. అత్వంగ్ డిచ్ పల్లి టోల్ వే ప్రైవేట్ లిమిటెడ్ ఇందల్ వాయి ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణలో భాగంగా సుమారు 45 లక్షల పై చిలుకు రూపాయలను వెచ్చిస్తూ మానవతా సదన్‌లో నూతనంగా వివిధ సదుపాయాలను సమకూర్చారు. స్టడీ రూమ్, రెండు టాయిలెట్లు, ఫ్రిడ్జ్, భారీ స్క్రీన్ తో కూడిన టెలివిజన్, సదన్ ఆవరణలో ఆర్.సి.సి సిట్టింగ్ బెంచీలు, వంట పాత్రలు, ఇతర సామాగ్రిని సదన్ కు వితరణ చేశారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం మానవతా సదన్ ను సందర్శించి, నూతన నిర్మాణాలు, వస్తువులకు లాంఛనంగా ప్రారంభోత్సవాలు చేశారు. సదన్‌లోని కిచెన్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, డార్మెటరీ, ప్లే గ్రౌండ్, లైబ్రరీ తదితర వాటిని కలెక్టర్ సందర్శించి, అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. సదన్‌కు చెందిన బాలికలు ఎంతో అందంగా కుండలపై, గాజు సీసాలపై రూపొందించిన కళాకృతులను, ఆకట్టుకునే రీతిలో చిత్రించిన పెయింటింగ్ లను పరిశీలించి అభినందించారు. సదన్ నిర్వహణ తీరుతెన్నుల గురించి ఎంతో ఆసక్తితో వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ అనాథ బాలలను అన్ని విధాలుగా ఆదుకునేందుకు వీలుగా ఇది వరకు జిల్లాలో కలెక్టర్‌గా కొనసాగిన ప్రస్తుత రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యోగితారాణా తన హయాంలో 2016లో నెలకొల్పిన మానవతా సదన్ రాష్ట్రంలోనే కాకుండా జాతీయ స్థాయిలో ప్రత్యేకతను చాటుకుంటోందని అన్నారు. సదన్‌లోని బాలలను సిబ్బంది తమ సొంత బిడ్డలుగా చూసుకుంటూ వారి అభ్యున్నతికి పాటు పడుతుండడం వల్ల అనేకమంది ఇంజినీరింగ్, ఎంబిబిఎస్ వంటి ఉన్నత చదువులు చదువుతున్నారని అన్నారు. అందుబాటులో ఉన్న వనరులను, జిల్లా యంత్రాంగం తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తులో ఐ.ఏ.ఎస్, ఐ.పీ.ఎస్‌లుగా కూడా రాణించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణ, అంకిత భావం, ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని సూచించారు. తాము అనాథలం, తమకు తల్లితండ్రులు లేరు అనే భావన పిల్లల దరి చేరకుండా వారికి అవసరమైన అన్ని రకాల సదుపాయాలు సమకూర్చేందుకు జిల్లా యంత్రాంగం చొరవ చూపుతోందని, ఈ దిశగా అత్వంగ్ డిచ్ పల్లి టోల్ వే ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కూడా ముందుకు వచ్చి తోడ్పాటును అందించడం అభినందనీయమన్నారు. సదన్ నిర్వహణకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, వాటిని పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం తరపున కృషి చేస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా సదన్ చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమం ఆహూతులను ఆకట్టుకుంది. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు టోల్ ప్లాజా సిబ్బంది కి, మానవతా సదన్ లైజనైంగ్ అధికారి సుధాకర్, కేర్ టేకర్ అందే రమేష్ లను శాలువా తో సన్మానించారు. విద్యార్థులు కలెక్టర్ ను పుల బోకే, శాలువాతో సత్కరించారు.

అంతకు ముందు టోల్ వే ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్ అనిల్ కుమార్ సింగ్ మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు పై ప్రయాణించేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకుంటూ రాకపోకలు సాగించుకోవాలని, హెల్మెట్ ధరించాలని, కారు వాహనదారులు సీటు బెల్టు ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపి లేని ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మానవతా సదన్ లైజనింగ్ ఇంచార్జ్ సుధాకర్, కేర్ టేకర్ అందే రమేష్, టోల్ వే ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్ అనిల్, రిషా, రోడ్ సేఫ్టీ విభాగం అధికారి హర్ష ఐటీ రామారావు, సేఫ్టీ మేనేజర్ సతీష్, రూట్ మేనేజర్ విరాజ్ దేశ్ పాండే, తహసిల్దార్ ప్రభాకర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీ కాంత్, మానవతా సదన్ సిబ్బంది, అధికారులు, టోల్ ప్లాజా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆసియన్ కప్ పోటీలకు విద్యార్థుల ఎంపిక


విద్యార్థులను అభినంధిస్తున్న ప్రిన్సిపల్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

సుద్దపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల కు చెందిన విద్యార్థినులు నిశిత, వర్షిణి, కీర్తన అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ టీ .నళిని బుధవారం తెలిపారు. ఈ నెల 26 నుండి 30 వరకు పులి, తైవాన్‌లో జరిగే అండర్ -15 ఉమెన్ సాఫ్ట్ బాల్ ఆసియన్ కప్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు . ఎంపికైన క్రీడాకారులను కళాశాలలో అధ్యాపకులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ టీ . నళినీ,వైస్ ప్రిన్సిపాల్ స్వప్న , జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వనిత, పిడి జోష్న , పీఈటీ నర్మద , సాఫ్ట్ బల్ అకాడమీ కోచ్ వేముల మౌనిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'లెట్స్ టాక్' విద్యార్థికి నవోదయలో సీటు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జవహర్ నవోదయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్షల్లో లెట్స్ టాక్ విద్యార్థికి సీటు దక్కినట్టు ఆ సంస్థ ఎమ్‌డీ మీస జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం వెల్లడైన ఫలితాల్లో.. ఈ సంస్థలో దీర్ఘకాల శిక్షణ తీసుకున్న కొత్తపేటకు చెందిన విద్యార్థి సుమంత్‌కు మొదటి జాబితాలో సీటు దక్కింది. ఈ సందర్భంగా విద్యార్థిని సన్మానించారు. నవోదయ శిక్షణ ప్రారంభించిన మూడు సంవత్సరాల్లో 100శాతం ఫలితాలతో విద్యార్థులకు విద్యనందిస్తున్నట్టు ప్రకటించారు.



శ్రీ రాముని గుడి ప్రహరీకి భూమి పూజ


భూమిపూజ చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని గొట్టుముక్కల గ్రామంలోని శ్రీ రామునీ ఆలయానికి రూ. 4 లక్షలతో బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి ప్రకాష్ మాట్లాడుతూ ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సహకారంతో రాముని ఆలయానికి ప్రహరీ గోడ నిర్మిస్తున్నట్లు తెలిపారు. తవినయ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, దయాకర్, మాజీ సర్పంచ్ రాజేందర్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు చిన్న రాజేశ్వర్, విలేజ్ ప్రెసిడెంట్ రాము, సరికల సురేష్, యూత్ ప్రెసిడెంట్ ఓంకార్, నందు పాల్గొన్నారు.

ధర్మ బిక్షం ఆశయ సాధనకు కృషి చేయాలి



ధర్మ బిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

అమరులు ధర్మ బిక్షం ఆశయ సాధనకు కృషి చేయాలని నాయకులు కోరారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మాధవ్ నగర్ బిఎల్ఎస్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర గీతా పనివారుల సంఘం వ్యవస్థాపకులు అమర జీవి ధర్మ బిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది కల్లుగీత కార్మికుల ఆశాజ్యోతి కామ్రేడ్ ధర్మ బిక్షం 14వ వర్ధంతి సభ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ.విట్టల్ గౌడ్, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట యోధులు కల్లు గీత కార్మికులపై సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన మహనీయుడని అన్నారు. ఆయన పోరాట ఫలితంగానే కల్లు సొసైటీలు, టిఎఫ్టి కార్మికులు లైసెన్సులు ఏర్పడ్డాయన్నారు. గీసే వారికి చెట్టు దున్నేవారికి భూమి అని నినాదంతో సంఘాన్ని ఏర్పాటు చేసి పోరాడిన మహనీయుడని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సూర్యపేట జిల్లాను ధర్మ బిక్షం జిల్లాగా మార్చాలని, ధర్మ బిక్షం విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై నెలకొల్పాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఓమయ్య,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు రామమూర్తి, సంతోష్ గౌడ్,నవీన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవోదయ సీటు సాధించిన విద్యార్థి



విద్యార్థిని అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు, పాఠశాల బృందం

నవతెలంగాణ-మోర్తాడ్

మండలంలోని దొనకల్ సరస్వతి విద్యానికేతన్ పాఠశాల చెందిన విద్యార్థి జవహర్ నవోదయ లో సీటు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేష్ తెలిపారు. పాఠశాల చెందిన జిన్నా స్టైనిన్ నవోదయలో సీటు సాధించినట్లు చెప్పారు. నవోదయ పాఠశాలలో సీట్ సాధించిన విద్యార్థికి పాఠశాల అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

ప్రొసీడింగ్ కాపీ అందజేత


ప్రొసీడింగ్ కాపీ అందజేస్తున్న బీజేపీ నాయకులు

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని వేంపల్లి గ్రామానికి చెందిన 'ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్ భవనానికి రూ.3లక్షల 50 వేల రూపాయల ఎంపీ నిధులు మంజూరు కావడంతో ప్రొసీడింగ్ కాపీని బీజేపీ నాయకులు బుధవారం ఎస్సీ కమ్యూనిటీ హాల్ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున రెడ్డికి, జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ కు సైతం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వేంపల్లి బూత్ అధ్యక్షులు సంగం శేఖర్, అమ్మక పేట కిషన్, సీనియర్ నాయకులు బొత్తమొల్ల వెంకట నర్సయ్య, బొత్తమొల్ల నరేష్, తేలు ముత్యం, అమ్మక పేట రాకేష్, తెలు శ్రీనివాస్, సోన్ పేట హన్మండ్లు, ద్యాగ మనోజ్, ఎస్సీ కమ్యూనిటీ హాల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసానికి ఎవరు అర్హులు..?

- రేషన్‌కార్డు ఉన్నవారు దరరఖాస్తు చేసుకునే అవకాశం
- గతంలో లోన్ తీసుకున్నవారికి వర్తించడం లేదట?



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కాంగ్రెస్ ప్రభుత్వం యువతీ యువకులకు ఉపాధి అవకాశం కల్పించాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఉపాధి అవకాశాలలో సబ్సిడీ లోన్లను అందించేందుకు "రాజీవ్ యువ వికాసం" పథకం ద్వారా సబ్సిడీ పథకాన్ని ప్రవేశపెట్టింది.

యువతకు ఉపాధికోసం..

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఆలోచనతో "రాజీవ్ యువ వికాసం" పథకం ప్రారంభించారు. ఈ పథకానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. ఇందుకోసం ఆన్లైన్ వెబ్సైట్ OBMMS పోర్టల్‌లో దరఖాస్తు చేసుకొనుటకు అవకాశాన్ని కల్పిస్తూ ఏప్రిల్ 5 ం సూచించింది.

సబ్సిడీలు..

చివరి తేదీని నిర్ణయించారు. అందుకు ప్రభుత్వం కొన్ని నిబంధనలు పెట్టింది. దరఖాస్తు చేసుకునుటకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఇన్కమ్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్ (ట్రాన్స్‌పోర్ట్ సెక్టార్ వారికి), పట్టాదార్ పాస్ బుక్ (అగ్రికల్చర్ స్కీం వారికి), సదరం సర్టిఫికెట్ (వైకల్యం కలిగిన వారికి), బ్యాంక్‌ఖాతా జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో ఆ న్లైన్లో దరఖాస్తు చేసుకో వాలని ప్రభుత్వ

అందుకు నాన్ అగ్రిక ల్చర్ (వ్యవసాయరహితులు) వారికి 21 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాల వరకు, వ్యవసాయదారులకు 21 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల వరకు వయసు గలవారు అర్హులు. సబ్సిడీ వివరాలు 50 వేల వరకు లోన్ అయితే 100శాతం సబ్సిడీ లభిస్తుంది. ఒక్క లక్ష రూపాయల వ్యాపారానికి లోన్ అయితే 90 శాతం సబ్సిడీ ఇవ్వనున్నారు. 2 లక్షల లోన్ కు 80శాతం సబ్సిడీ, 4 లక్షల లోన్‌కు 70శాతం సబ్సిడీ, మైనర్ ఇరిగేషన్‌కు 100శాతం సబ్సిడీ ఉంటుందని ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసింది. ఇన్కమ్ సర్టిఫికెట్ లో రూరల్ ప్రాంతాల వారు 1.50 లక్షల వరకు, అర్బన్ ప్రాంతంలో రెండు లక్షల వరకు ఇన్కమ్ సర్టిఫికెట్ ఉన్నవారే అర్హులు.

ఈకులాలవారికి అవకాశం..

బీసీలలో చాకలి, మంగలి, వడ్డెర, ఉప్పర, పూసాల (కృష్ణ బలిజ), వాల్మీకి (బోయ), బట్రాజ్, కుమ్మరి, విశ్వబ్రాహ్మణ, గంగపుత్ర, పెరిక, పద్మశాలి, మేర, ముదిరాజ్, మున్నూరు కాపు, యాదవ, లింగాయత్ కోపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ కలిగిన వారు, మేదరి, గౌడ్స్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ కలిగిన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొనే అవకాశం కల్పించారు. మిగతా కులస్తులకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించలేదు. బీసీలలో 19 కులాల వారికి, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు.

ఈసెక్టార్‌వారికి లోన్లు..

అంతేకాకుండా అగ్రికల్చర్ సెక్టార్, అగ్రో బేస్డ్ యూనిట్స్, య్యానిమల్ హజ్బెండరీ(పశుసంవర్ధకశాఖ), హార్టికల్చర్, ఇండస్ట్రియల్ సర్వీస్ బిజినెస్, మైనర్ ఇరిగేషన్, ట్రాన్స్‌పోర్ట్ సెక్టార్ విభాగాల వారీగా లోన్‌కు దరఖాస్తు చేసుకునేందుకు పలు విభాగాలుగా చేశారు. అందులో అగ్రికల్చర్ సెక్టార్లో 5 విభాగాలు, అగ్రి బేస్డ్ యూనిట్స్‌లో 5 సెక్టార్లు, యానిమల్ హజ్బెండరీలో 12 విభాగాలు, హార్టికల్చర్‌లో 3 విభాగాలు, ఇండస్ట్రియల్ సర్వీస్ బిజినెస్ లో 134 రకాల వ్యాపారాలు, మైనర్ ఇరిగేషన్‌లో 5 రకాలు, ట్రాన్స్‌పోర్ట్ సెక్టార్‌లో ఒకే రకం వ్యాపారానికి అవకాశం కల్పించారు.

కొత్తరేషన్‌రానివారు పథకానికి అనర్హులే..

మరో ముఖ్య విషయం ఏమిటంటే గతంలో లోన్ పొందిన వారికి ఈ అవకాశం వర్తించడం లేదని, ఆన్లైన్, మీసేవ సెంటర్ వారు వెళ్ళగానే ఆధార్ కార్డు నెంబర్‌ని ఎంటర్ చేయగానే, గతంలో దరఖాస్తు చేసుకున్నారని ఆన్లైన్లో కనబడుతుంది. ఈ విషయంపై అధికారులకు ఎటువంటి సమాచారం అందలేదు. అంతే కాకుండా మొన్నటికి మొన్న ప్రభుత్వం ఏర్పాటు చేసిన రేషన్ కార్డు దరఖాస్తు చేసుకున్నవారు.. పాత రేషన్ కార్డులో పేరు ఉంటే కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకునే అవకాశం లేకపోవడంతో పాత రేషన్ కార్డులో పేరును డిలీట్ (తొలగించుకోవడం) చేసుకున్నారు. అదే తరణంలో కొత్త రేషన్ కార్డు రాకపోవడంతో రాజీవ్ యువ వికాసంకోసం దరఖాస్తు చేసుకోవాడానికి ఇబ్బందికరంగా మారింది. అటు పాత రేషన్ కార్డులో పేరు లేక... కొత్త రేషన్ కార్డులు రాక యువత ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం కింద ఉపాధి అవకాశాలు అందుతున్నాయన్న ఉత్సాహాన్ని, నూతన రేషన్ కార్డులు రాలేదనే నిరుత్సాహంతో దరఖాస్తు చేసుకోవడానికి ఇబ్బందులకు గురవుతున్నామని యువత వాపోతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం త్వరగా చర్యలు తీసుకొని, నూతన రేషన్ కార్డులు ఇచ్చి అవకాశాన్ని కల్పించి రాజీవ్ యువ వికాసంలో లబ్ధి పొందే విధంగా అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

కళలతో మానసిక వికాసం

- "తెలుగు సాహిత్యం-ప్రదర్శన కళలు" కార్యశాల

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ లోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో కొరవి గోపరాజు తెలుగు విభాగం ఆధ్వర్యంలో బుధవారం "తెలుగు సాహిత్యం-ప్రదర్శన కళలు" అంశంపై కార్యశాలను నిర్వహించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ రంగరత్నం సభాధ్యక్షత వహించి మాట్లాడారు. విద్యార్థి మానసిక వికాసానికి కళలు ఎంతో సహకరిస్తాయని తెలుగు అధ్యాపకులందరికీ అభినందనలు తెలిపారు. ఇందూరులో ఎంతోమంది వ్యాఖ్యాతలు, కవులు, కళాకారులుగా ఉన్నారని, వారి సహకారంతో కళాశాల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అవగాహనను కల్పించి, వారిలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ కార్యశాలను ఏర్పాటు చేశామని కార్యశాల సమన్వయకర్త డాక్టర్ ఎం.రామస్వామి అన్నారు. ఉపన్యాస కళ అనే అంశంపై ప్రముఖ వ్యాఖ్యాత వీపీ చందన్‌రావు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కవులు, రచయితల ఉపన్యాసాలను ఉదాహరించారు. ఈ సందర్భంగా చందన్ రావ్ విసిరిన ఛలోక్తులు అందరిని నవ్వించాయి. రెండవ సమావేశంలో రంగస్థల ప్రదర్శన కళలు అంశంపై ప్రముఖ రంగ స్థల నటుడు, దర్శకుడు చామకూర శ్రీనివాస్ రెడ్డి పాల్గొని రంగస్థలం, అభినయాల వైరుద్యాలను వివరించారు. గాంధీ జయంతి నాటకంలోని ఓ సన్నివేశాన్ని నటించి అందరిని ఆకట్టుకున్నారు. విద్యార్థులకు నటన గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హాజరైన వక్తలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ ఐ గంగాధర్ ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రాజేష్ పిఆర్ఓ డాక్టర్ దండు స్వామి కార్యశాల సమన్వయకర్త డాక్టర్ ఎం. రామస్వామి, రమేష్ గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి కే గంగాధర్ అధ్యాపకులు రాజేశ్వర్, రాధిక, అర్చన, సవిత, పద్మారావు, రాహుల్, సుభాషిణి దేవి, అనసూయ, వినయ్ కుమార్ పాల్గొన్నారు.



సన్మానించిన పలువురు

గిరిరాజ్ డిగ్రీ కళాశాలలో పరీక్షల ఫీజులను తగ్గించాలి

- పీడీఎస్‌యు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ గిరిరాజ్ డిగ్రీ కళాశాలలో రెగ్యులర్, బ్యాక్ లాగ్ పరీక్షల ఫీజులను తగ్గించాలని పిడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. నగరంలో ప్రభుత్వ గిరిరాజ్ డిగ్రీ కళాశాలలో పరీక్షల విభాగం అధిపతి డా.భారత్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ డా.రంగారత్నం, అకాడమిక్ కోఆర్డినేటర్ డా.పురుషోత్తం లకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రెండింతలు ఎక్కువగా ఫీజులు నిర్ణయించడం వలన విద్యార్థులు కొందరు అప్పులు చేసి కడుతున్నారని, మరికొందరు కట్టలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. ఒక్కొక్క బ్యాక్ లాగ్ సబ్జెక్టుకు 700 రూపాయలు తీసుకుంటున్నారని, రెగ్యులర్ పరీక్షల సెమిస్టర్ ఫీజులు 1400 నుంచి 1600 వరకు వసూలు చేస్తున్నారని తెలిపారు. ప్రైవేటు కళాశాలల మాదిరిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో తీసుకోవడం సరైంది కాదని, ఫీజుల నిర్ణయించే అధికారం గిరిరాజ్ కళాశాలకు ఉందని అన్నారు. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఫీజుల విషయంలో తగిన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఎగ్జామ్ ఫీజు కట్టడానికి ఆరు రోజులు మాత్రమే అవకాశం ఇచ్చారని ఇందులో రెండు రోజులు సెలవులే వస్తున్నాయని కావున డేట్ పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దేవిక,సాయి కిరణ్, విజయ్,అరవింద్, ప్రవీణ్, జై, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

డిల్లీ వెళ్లిన మానాల మోహన్‌రెడ్డి, కేశ వేణు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నేడు ఢిల్లీలో జరిగే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమావేశానికి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూడా చైర్మన్ కేశ వేణు బుధవారం ఢిల్లీకి చేరుకున్నారు. అనంతరం అక్కడ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌తో వన్ టు వన్ కలిసిన మానాల మోహన్‌రెడ్డి, కేశ వేణు, కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు నూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఇన్చార్జిని కలిశారు.



29న వాహనం వేలం పాట

నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఈనెల 29న టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని వేలంపాట నిర్వహిస్తున్నట్టు ఎక్సైజ్ సీఐ గుండప్ప బుధవారం తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు 25 శాతం ఈఎండీ చెల్లించి వేలంపాటలో పాల్గొనగలరని తెలిపారు. వేలం పాటలో పాల్గొనేవారు తమ పేర్లను ముందుగానే కార్యాలయంలో నమోదు చేసుకోగలరని పేర్కొన్నారు.

రైతులు ప్రమాదాలబారిన పడకుండా చూడాలి

- టెక్నికల్ డిఈ రమేష్


అవగాహన కల్పిస్తున్న టెక్నికల్ డిఈ


నవతెలంగాణ-బాల్కొండ

రైతులు తమ పంట పొలాల వద్ద విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా చూడాలని విద్యుత్ శాఖ టెక్నికల్ డిఈ రమేష్ సూచించారు. బాల్కొండ మండలం నాగపూర్ గ్రామంలో బుధవారం పొలం బాట కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టెక్నికల్ డిఈ రమేష్ రైతులకు పలు సూచనలు చేశారు. పొలాల మధ్య ఉన్న మోటార్లు, స్టార్టర్లు, పీవీసి పైపులు ఉండేలా చూసుకోవాలని ప్రతి విద్యుత్ వస్తువు తప్పనిసరి ఎర్తింగ్ చెయ్యాలని సూచించారు. లో ఓల్టేజి సమస్య రాకుండా విద్యుత్ మోటార్లుకు కెపాసిటర్లు అమర్చుకోవాలని కోరారు. సమస్యలు ఉంటే విద్యుత్ సిబ్బందికి తెలపాలని కోరారు. ట్రాన్స్ ఫార్మర్ ఫీజులను రైతులు మార్చవద్దని సూచించారు. విద్యుత్‌శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1912 ఫిర్యాదు చేసి సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏడీఈ శ్రీనివాస్, బాల్కొండ అసిస్టెంట్ ఇంజనీర్ కిషన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి ఈపి నారాయణ, సబ్ ఇంజనీర్ మహేష్, సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్ సుందర్ రావు, లైన్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్, ఏఎల్ఎం యాదగిరి, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని బడా భీంగల్ గ్రామ శివారులో కప్పల వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రక్టర్లను బుధవారం పోలీసులు పట్టుకున్నారు. పట్టుకున్న ట్రాక్టర్ల వివరాలు అడుగగా ఎలాంటి పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తునారని అట్టి ట్రాక్టర్‌లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై జి.మహేష్ తెలిపారు. మండలంలో పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక, మొరం తరలిస్తే కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు పేర్కొన్నారు.



తై బజార్ వేలంపాట వాయిదా

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రాజు అధ్యక్షతన బుధవారం తైబజార్ వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో దరఖాస్తు చేసుకున్న ఇద్దరు పాల్గొని వేలం పాడగా ప్రభుత్వం నిర్ణయించిన ధర రాకపోవడంతో వేలంను శుక్రవారానికి వాయిదా వేశామని కమిషనర్ తెలిపారు. రెండు రోజుల సమయం ఉన్నందున ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని కమిషనర్ తెలిపారు.

పది పరీక్షలో 49మంది గైర్హాజరు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/ఆర్మూర్

జిల్లాతలోని జరుగుతున్న పదో తరగతి పరీక్షలకు బుధవారం గణిత పరీక్ష నిర్వహించారు. అందులో 22,779 మంది విద్యార్థులకు గాను 49 మంది విద్యార్థులు గణిత పరీక్ష కు గైర్హాజరు అయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఒక ప్రకటన తెలిపారు. ఏ పరీక్ష కేంద్రంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా, మాల్ ప్రాక్టీస్ కాకుండా అన్ని పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు సమయానికి గణిత పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. డిఈఓ 7 పరీక్ష కేంద్రాలను, డిస్టిక్ లెవెల్ అబ్జర్వర్ 5 పరీక్ష కేంద్రాలను, అసిస్టెంట్ కమిషనర్ 3 పరీక్ష కకేంద్రాలన, ఫ్లయింగ్ స్కాడ్ 36 పరీక్షా కేంద్రాలను పర్యవేక్షణ చేశారని వివరించారు.

ఇద్దరు గైర్హాజరు

ఆర్మూర్ : మండల వ్యాప్తంగా బుధవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాశాఖ అధికారి రాజా గంగారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం జరిగిన పరీక్షకు ఆర్మూర్ మండల వ్యాప్తంగా మొత్తం 12 పరీక్ష కేంద్రాలలో 1726 మంది విద్యార్థులకు గాను 1724 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు చెప్పారు. మిగిలిన ఇద్దరు విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. పకడ్బందీగా పరీక్షలు జరుగుతున్నాయన్నారు.

కొత్తపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం

నవతెలంగాణ-(వేల్పూర్) ఆర్మూర్

మండలంలో కొత్తపల్లి గ్రామంలో వ్యవసాయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యం రెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, డైరెక్టర్స్ నరేందర్, గంగాధర్ మండల పశువైద్యాధికారి డాక్టర్ సంతోష్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, పశు వైద్య సిబ్బంది సురేష్ , గంగాధర్, ఎల్ ఎస్‌ఏ మౌలానా, గోపాలమిత్ర బాబూలాల్ పాల్గొన్నారు. ఈ శిబిరంలో 21 పశువులకు సాధరణ చికిత్సలు, రెండు పశువులకు కృత్రిమ గర్భాధారణ 11 దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

- డిఎల్‌పిఓ శ్రీనివాస్


మాట్లాడుతున్న డిఎల్‌పిఓ శ్రీనివాస్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఈ నెల 31 వరకు ఎల్‌ఆర్‌ఎస్ రెగ్యులే షన్‌ను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవా లని నిజామా బాద్ డిఎల్పిఓ శ్రీనివాస్ సూచిం చారు. బుధవారం మండల కేంద్రంలోని నడిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎల్‌ఆర్ఎస్ నమోదు ప్రక్రియను ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25శాతం ఫీజు రాయితీ పై ఈనెలాఖరు వరకు ఎల్‌ఆర్‌ఎస్ చెల్లించే అవకాశం ప్రభుత్వం కల్పించిందని వివరించారు. 2020లో వెయ్యి రూపాయలు కట్టిన వారితోపాటు కట్టని వారు సైతం ఈ నెల 31 వరకు ఎల్‌ఆర్‌ఎస్ ఫీజును చెల్లించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. రెగ్యులేషన్ చేసుకుంటేనే సంబంధిత ప్లాటును అమ్మకం కొనుగోలు లేదా ఇంటి నిర్మాణ అనుమతికి అవకాశం ఉంటుందన్నారు. 2020లో వేయి రూపాయల ఫీజు చెల్లించని వారు నేరుగా రిజిస్ట్రేషన్ కార్యాలయంలోని సబ్ రిజిస్ట్రార్ కుఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లించుకుని లాబ్దిపొందాలని సూచించారు. నడిపల్లి పంచాయతీ పరిధిలో ఎల్‌ఆర్‌ఎస్ రెగ్యులరైజేషన్ కోసం 1346 మంది దరఖాస్తులను చేసుకోగా ఇప్పటివరకు 46 మంది మాత్రమే ఫీజు చెల్లించినట్లు తెలిపారు. మిగిలిన వారు కూడా ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. డి ఎల్ పి ఓ వెంట జూనియర్ అసిస్టెంట్ రజత్ కుమార్, నడిపల్లి తండా కార్యదర్శి జయశ్రీ, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

గ్రామ అభివృద్ధికి కేంద్రం పెద్దపీట

నవతెలంగాణ-రాజంపేట్

గ్రామాల అభివృద్ధికి కేంద్రం పెద్దపీట వేస్తుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి అన్నారు. రాజంపేట్ మండలం తలమడ్ల గ్రామంలో ఉపాధి హామీలో భాగంగా 15 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిమెంటు రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పథకాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు.


సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న బిజెపి నాయకులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
3
గురువారం | మార్చి 27, 2025 | www.navatelangana.com

ఆలయ కమిటీ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని సలాబత్పూర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్‌ను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ధైదల్ రవి, అమూల్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం ఘనంగా సన్మానించారు. చైర్మన్‌గా ఎంపికైనందువలన రామ్ పటేల్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధరాస్ సాయిలు, సీనియర్ నాయకులు, హనుమాన్లు, స్వామి విట్టల్, తదితరులు పాల్గొన్నారు.


చైర్మన్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ యువ నాయకులు

పదోతరగతి పరీక్ష కేంద్రం పరిశీలన



పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన్న తహసీల్దార్ ఎండి ముజీబ్

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని మండల తహసీల్దార్ ఎండి ముజీబ్ బుధవారం పరిశీలించారు. పకడ్బందీ ఏర్పాట్ల మధ్య కొనసాగుతున్న పదోతరగతి పరీక్షలను చూసి హర్షం వ్యక్తం చేశారు. పరీక్షల్లో ఎలాంటి మాస్‌కాపింగ్‌కు పాల్పడకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

భూసేకరణపై గ్రామసభ


మాట్లాడుతున్న తహసీల్దార్

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని బ్రహ్మజీ వాడి గ్రామంలో భూసేకరణ కోసం గ్రామసభ నిర్వహించినట్లు తహసీల్దార్ రహీముద్దీన్ తెలిపారు. గ్రామ శివారు నుండి వెళుతున్న కాళేశ్వరం కాల్వ పనులకు స్థల కొనుగోలు కోసం కామారెడ్డి ఆర్డీవో వీణ గ్రామస్తులతో బుధవారం సమావేశం నిర్వహించారు. కాల్వకు 1.10 ఎకరాల విస్తీర్ణం అవసరం ఉన్నదని ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారం కొనుగోలు చేస్తామని సూచించారు. బహిరంగ మార్కెట్ విలువకు, ప్రభుత్వ రేటుకు చాలా వ్యత్యాసం ఉందని, ధర పెంచి ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ భూమి సేకరించి వాటికి ఇస్తున్న డబ్బులతో అంతే విస్తీర్ణం గల భూమి చుట్టుపక్కల దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఉన్నతాధికారులకు నివేదిస్తామని అధికారులు తెలిపారు. కాళేశ్వరం కాల్వ పనులు త్వరలో చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఈ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ హారిక, సర్వేయర్ మౌనిక, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్ వితరణ


సీలింగ్ ఫ్యాన్‌ను అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని ఒకటవ అంగన్వాడీ కేంద్రానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు (విశ్రాంత ఉపాధ్యాయులు) మార్గాల దయానంద్ సీలింగ్ ఫ్యాన్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాల దృష్ట్యా అంగన్వాడి చిన్నారులు ఉక్కపోతతో ఇబ్బందులు పడతారని అందుకుగాను తన మనుమరాలు మార్గాల యోస్న మొదటి పుట్టినరోజు సందర్భంగా సీలింగ్ ఫ్యాన్ అందజేసినట్లు తెలిపారు. రానున్న రోజులలో తన వంతు సహాయంగా మండల కేంద్రంలో గల అంగన్వాడి సెంటర్ల చిన్నారులకు సీలింగ్ ఫ్యాన్ లను అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిప్ప శివ, ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక, అంగన్వాడీ కేంద్రం టీచర్ కుమ్మరి రాధా, తదితరులు పాల్గొన్నారు.

మాలపాటి మాజీ సర్పంచ్ మృతి

నవతెలంగాణ-లింగంపేట్



లింగంపేట్ మండలం మలపాటి గ్రామ మాజీ సర్పంచ్ కంపె ఆశయ్య (57) రోడ్డు ప్రమాదంలో బుధవారం ఉదయం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మాలపాటి కొత్త గ్రామ పంచాయతీగా ఏర్పడగా.. ఆశయ్య తొలి సర్పంచ్‌గా ఎన్నికై పదవీ బాధ్యతలు చేపట్టారు. ఐదు సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందించారన్నారు ఆయన చేసిన సేవలను కొనియాడారు. మతునికి భార్య సిద్దవ్వ ఇద్దరు కుమారులు ఉన్నారు. తాజా మాజీ సర్పంచ్ మతి చెందడంతో లింగంపేట మండల సర్పంచ్ మాజీ ఫోరం ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

రాజీవ్ యువ వికాసం స్కీం దరఖాస్తు తేదీని పొడిగించాలి

- రేషన్ కార్డుతో సంబంధం లేకుండా దరఖాస్తులు తీసుకోవాలి : ఎంసీపీఐయూ

నవతెలంగాణ-కామారెడ్డి



కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన రాజీవ్ యువ వికాసం స్కీం దరఖాస్తు తేదీని పొడిగించాలని, రేషన్‌కార్డుతో సంబంధం లేకుండా దరఖాస్తులు స్వీకరించాలని ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దరఖాస్తుల్లో భాగంగా కుల, ఆదాయ ధ్రువపత్రాలు రావడానికి సైట్ ఇబ్బంది వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఈ యొక్క పథకానికి అర్హులు అయ్యే విధంగా ప్రభుత్వం చూడాలని ఇదే అదునుగా తీసుకొని కొంతమంది నాయకులు ప్రజల దగ్గర డబ్బులు లాగాలనే ప్రయత్నాలు చేస్తూ ఉన్నారన్నారు. ప్రజలు మోసపోకుండా ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని తహసీల్దార్ కార్యాలయాల్లో కుల, ఆదాయ పత్రాలు తొందరగా వచ్చే విధంగా చేయాలన్నారు.

వర్షాకాలం సన్నవడ్లవి
బోనస్ డబ్బులు చెల్లించాలి

- సొసైటీ మహాసభలో రైతుల డిమాండ్

నవతెలంగాణ-పిట్లం

వానాకాలం పండించిన సన్న రకం వడ్ల బోనస్ క్వింటాకు రూ.500ను వెంటనే చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని తిమ్మానగర్ సింగిల్ విండో చైర్మన్ సాయి రెడ్డి (డిసిసిబి) డైరెక్టర్ ఆధ్వర్యంలో వార్షిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ గత వర్షాకాలంలో పండించిన సన్న రకం వడ్లకు గాను కొంతమంది రైతులకు బోనస్ ఇవ్వలేదని అట్టి వడ్ల క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ను వెంటనే అందించాలన్నారు. రబీ సీజన్‌కు గాను పండించిన జొన్నలకు ఎకరాకు 25 క్వింటాళ్ల జొన్నలను ప్రభుత్వం కొనుగోలు చేపట్టాలని రైతులు కోరారు. అనంతరం విండో సీఈఓ సత్యనారాయణ విండో జమ ఖర్చుల నివేదికను వెల్లడించి దీర్ఘకాలిక ఎస్ పి ఎస్ ఓల్డ్ బకాయిలలో 70 శాతం మాఫీ అయినప్పటికీ మిగిలిన 30 శాతం రుణాల తో పాటు ఎల్ టి లోన్ లను సైతం మార్చి 31 లోపు కట్టాలని నివేదించారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, దేవేందర్ రెడ్డి, సంఘ సభ్యులు నల్లాల చిన్న సాయిలు, నీల బోయిన ప్రవీణ్ కుమార్, సిబ్బంది బాగా రెడ్డి , రిటైర్డ్ సీఈఓ అశోక్ గౌడ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్

ఆలయాభివృద్ధికి నిధుల మంజూరు

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని సలాబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి రూ.70 కోట్ల నిధులు ఎమ్మెల్యే మంజూరు చేయించారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దరాస్ సాయిలు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎమ్మెల్యే జుక్కల్ నియోజకవర్గంతో పాటు మద్నూర్ మండల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, మూడు రాష్ట్రాల భక్తుల్లో ప్రసిద్ధిగాంచిన సలాబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి రూ.70కోట్ల నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ సలాబత్పూర్ ఆంజనే యస్వామి ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్ మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే నిధు లు మంజూరు చేయించడం హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకు సంబంధిత శాఖ మంత్రులకు, రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ రంపటేల్, సీనియర్ నాయకులు హనుమాన్లు, స్వామి విట్టల్ గురుజీ, మాజీ ఎంపీపీ ప్రజ్ఞా కుమార్, పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవోదయకు పలువురు ఎంపిక



లింగంపేట్ : సుర్ల విరాట్ యాదవ్, అట్టెం మనోజ్ యాదవ్



గాంధారిలో కేటీఎస్ విద్యార్థులు దేవాంశ్, వైష్ణవి


పిట్లం : కేతావత్ ప్రణీత్ సింగ్

- విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-విలేకరులబృందం

నవోదయ విద్యాలయంలో ఆరో తరగతి ప్రవేశాలకు నిర్వహించిన పరీక్షలకు పలువురు విద్యార్థులు ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయులు అభినందించారు.

గాంధారి : గాంధారి మండల కేంద్రంలోని కేటీఎస్ స్కూలుకు చెందిన ఇద్దరు విద్యార్థులు నవోదయకు ఎంపికైనట్లు స్కూల్ ప్రిన్సిపల్ పరశురాం బుధవారం తెలిపారు. ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న బి వైష్ణవి, సిహెచ్ దేవంశ్ ఎంపికైనట్లు తెలిపారు. నవోదయ కు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

పిట్లం: మండలంలోని వివేకానంద పాఠశాలకు చెందిన కేతావత్ ప్రణీత్ సింగ్ నవోదయ పాఠశాలకు ఎంపికైనట్టు పాఠశాల కరస్పాండెంట్ ఏనుగండ్ల శ్రీనివాస్‌రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోతిరెడ్డిపల్లి స్కూల్ తాండకు చెందిన కేతావత్ ప్రణీత్ సింగ్ తమ పాఠశాలలో ఐదవ తరగతి విద్యను అభ్యసిస్తూ ఆరవ తరగతి ప్రవేశం కోసం ఇటీవల నవోదయ పాఠశాల ఆరవ తరగతి అడ్మిషన్‌ల నిమిత్తం 2024-25 నిర్వహించిన నవోదయ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించారు. నవోదయ పాఠశాలకు ఎంపికైన సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు సత్కరించి హర్షం వ్యక్తం చేశారు.

లింగంపేట్: నవోదయ పాఠశాలకు ఇద్దరి విద్యార్థులు ఎంపికైనట్లు గ్రామస్తులు తెలిపారు. లింగంపేట్ మండల కేంద్రంలో చెందిన సుర్ల విరాట్ యాదవ్ నిజాంసాగర్‌లోని నవోదయ పాఠశాలకు ఎంపికయ్యారని కుటుంబ సభ్యులు తెలిపారు. శెట్టిపల్లి గ్రామానికి చెందిన అట్టెం మనోజ్ యాదవ్ నవోదయ పాఠశాలలకు ఎంపికయ్యారు. నవోదయ పాఠశాలకు ఎంపిక కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

బాల్యవివాహాలు లేని జిల్లాగా మారుద్దాం

- అధికార వ్యవస్థతో కలిసి పనిచేద్దాం
- మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఇందు ప్రియ



మాట్లాడుతున్న మాజీ మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ-కామారెడ్డి

బాల్య వివాహాలు లేని గ్రామాలుగా, మండలాలుగా తీర్చి దిద్దుటకు వ్యవస్థతో కలిసి పనిచేయాలని కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం సాధన స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన బాల్యవివాహాల నిరోధం, తదితర విషయాలపై ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొనీ మాట్లాడారు. బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మికుల నిర్మూలన, బాల బాలికల అక్రమ రవాణా,బాల బాలికలపై జరుగుతున్న హింస నిర్మూలన వంటి వాటిపైన గత కొన్ని సంవత్సరాల నుండి ఎదుర్కొంటున్న సమస్యల పైన వివరించారు. ప్రజలు చట్టాల పైన అవగాహనా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కలిగి ఉండాలనీ, ఎటువంటి సమస్య ఉన్న సహకరించడానికి తాము ముందుంటామనీ సాధన సంస్థ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధన సీఈఓ మురళీమోహన్, డిసిపిఓ స్రవంతి, కోఆర్డినేటర్ వెంకటేష్, రాజేందర్, నరసింహ, మధుసూదన్, గిరిజ, షీ టీం సౌజన్య, జిల్లాల కమిటీ కోఆర్డినేటర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనులు పరిశీలన


సీసీ రోడ్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-జుక్కల్

జుక్కల్, మైబాపూర్ గ్రామాల్లో జుక్కల్ ఎంపీడీవో శ్రీనివాస్ మంగళవారం పర్యటించారు. మండలంలోని 30 గ్రామ పంచాయతీలకు సిసి రోడ్లు మంజూరైనట్లు తెలిపారు. ఉపాదీ హామీ నిధులతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పనులతో మండలంలో మొత్తం 80 శాతం రోడ్లు సిసిగా మారనున్నట్లు తెలిపారు. రోడ్ల వలన గ్రామాలలో రోడ్లపై నీరు నిలవడం నివారించినట్లు, బురదమయం కాకుండా ప్రజలకు దోమల బెడద లేకుండా ఇబ్బందులు కలగకుండా సునాయాసంగా రవాణా చేయడానికి వీలు పడుతుందని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వం చేపడుతున్న పథకాలను స్వాగతించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు మైబాపూర్ జీపీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అభ్యున్నతికి కృషిచేయండి

నవతెలంగాణ-పిట్లం

మండల తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాజా నరేందర్ గౌడ్‌కు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బాధ్యులు నల్లాల వినయ్ కుమార్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మానగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ బాధ్యులు బొండ్ల, యువ నాయకులు కొక్కుల ప్రవీణ్ , గాండ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది సమయపాలన పాటించాలి

- ఆర్డీవో వీణ


ఆర్డీవోను సన్మానిస్తున్న తహసీల్దార్

నవతెలంగాణ-తాడ్వాయి

సిబ్బంది సమయపాలన పాటించాలని కామారెడ్డి ఆర్డీవో వీణ అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు చేపట్టాలని అన్నారు. కంప్యూటర్ గదిని రికార్డులను పరిశీలించారు. కార్యాలయానికి తొలిసారి రావడంతో ఆర్డిఓ కు పుష్పగుచ్ఛం ఇచ్చి తహసీల్దార్ రహీముద్దీన్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ హారిక, సర్వేయర్ మౌనిక, తహసిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూ.7.64 లక్షలకు గాంధారి తైబజార్ వేలంపాట



గాంధారి: వేలంపాటలో పాల్గొన్న తహసీల్దార్

నవతెలంగాణ-గాంధారి

గాంధారి గ్రామపంచాయతీ పరిధిలో గల తైబజార్ వేలంపాటను బుధవారం నిర్వహించారు. తహసీల్దార్ రేణుక చవాన్ అధ్యక్షతన 2025-26 సంవత్సరానికి తైబజార్ వేలం నిర్వహించారు. తైబజార్ వేలంలో 8 మంది పాటదారులు పాల్గొన్నారు. ఇందులో చివరి పాటదారుగా గడ.రాజేష్ కుమార్ రూ.7,64,000కు వేలంపాట పాడి తైబజార్ దక్కించుకున్నారు. దాఖల చిట్టి వేలంలో 8 మంది పాటదారులు పాల్గొన్నారు. ఇందులో చివరి పాటదారుగా వాడి శ్రీధర్ రూ.3,50,000కు వేలంపాట పాడి దాఖల చిట్టి వేలం దక్కించుకున్నారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి లక్ష్మి నారాయణ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ తూర్పు రాజులు, వంశీ, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

6.75 లక్షలు పలికిన లింగంపేట్ తైబజార్


లింగంపేట్: మాట్లాడుతున్న మండల అభివృద్ధి అధికారి

లింగంపేట్: లింగంపేట గ్రామపంచాయతీ లో బుధవారం మండల అభివృద్ధి అధికారి నరేష్ అధ్యక్షతన తై బజార్ వేలం వేసినట్టు పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్ తెలిపారు. ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన ముజీబుద్దీన్ 6 లక్షల 75 రూపాయలకు వేలంలో దక్కించుకున్నట్టు తెలిపారు.

దేవాలయ భూములను సర్వే చేయించండి


తహసీల్దార్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని రంగంపేట గ్రామంలో గల విఠలేశ్వర, శివాలయం దేవాలయ భూములను సర్వే నిర్వహించాలని రంగంపేట గ్రామస్తులు బుధవారం ఎమ్మార్వో ఉమలతకు వినతిపత్రం అందజేశారు. కాగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వోను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మణ్, గ్రామస్తులు సురేందర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పరిశీలన


సీసీ రోడ్లును పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం గ్రామంలో ఏర్పాటు చేసిన సిసి రోడ్డును బుధవారం రోజు ఎంపీడీవో ప్రభాకర్ చారి పరిశీలించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ఐదు లక్షలతో ఈ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, పోచారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కిరాన్ ఉన్నారు.

నేడు సహకార సంఘం 90వ మహాజన సభ

నవతెలంగాణ-పోతంగల్

రాష్ట్రంలో పేరెన్నికగన్న మండలకేంద్రంలోని విశాల సహకార పరపతి సంఘం 90వ మహాజన సభ గురువారం నిర్వహించనున్నట్టు అధికారవర్గాలు ప్రకటించాయి. గతకొన్నేళ్లుగా అస్తవ్యస్తంగా నడుస్తుందని సభ్యుల ఆరోపణలు ఎదుర్కొంటోంది. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇంటర్నల్ (కాంకరెంటు) ఆడిట్ చేయాలని సభ్యులు కోరుతున్నారు. సహకార సంఘం పాలక వర్గాన్ని రద్దు చేసి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లను నియమించారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ -1గా ఎండి రియాజుద్దీన్, సీనియర్ ఉ-ఇన్‌స్పెక్టర్‌ను నియమించారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ - 2 గా వెంకటేశ్వర్ రావు, అసిస్టెంట్ మేనేజర్ (ఎన్‌డిసిసి బ్యాంక్)ను నియమించారు. ఇన్‌ఛార్జ్ కార్యదర్శిగా శివాజీ పనిచేస్తున్నారు.సభ్యులందరు హాజరుకావాలని, సమస్యలపై చర్చించి నిర్ణయాలు తీయుకోవాలని కోరుతున్నారు. గత సంవత్సరవంఆడిట్ లెక్కలు, భవిష్యత్తు నిర్ణయాలతో పూర్వవైభవం తేవాలని, భాద్యులపై చర్యలు తీసుకుని, సంఘం అభివృద్ధికి తోడ్పడాలని సభ్యులు కోరుతున్నారు.

సెయింట్ పాల్ హై స్కూల్‌లో రోబోక్విస్ట్

నవతెలంగాణ-ఆర్మూర్



మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి సెయింట్ పాల్ హై స్కూల్ యందు బుధవారం రోబో క్విస్ట్ కార్యక్రమం నిర్వహించారు. 6 నుండి 9వ తరగతి విద్యార్థులు పాల్గొనగా, నేటి ఆధునిక టెక్నాలజీ ఏ విధంగా ఉపయోగించు కోవాలి, రాబోయే రోజుల్లో విద్యార్థులు నేర్చుకునే మెలకువలను వివరించారు. నేడు జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తోపాటు తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి , సేసిలియా పాల్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మహిళ మృతి

నవతెలంగాణ-కంఠేశ్వర్



మృతి చెందిన గుర్తుతెలియని మహిళ

నగరంలోని ఒకటవ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని మహిళ మృతి చెందినట్టు ఎస్‌హెచ్ఓ రఘుపతి బుధవారం తెలిపారు. ఎస్‌హెచ్‌వో తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 23న మధ్యాహ్నం 1 సమయంలో ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణంలో గుర్తుతెలియని మహిళ వయస్సు అందాజ 42 నుంచి 45 ఉంటుందని అపస్మారక స్థితిలో ఉన్నందున అక్కడే ఉన్న సెక్యూరిటీ సిబ్బంది ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. డాక్టర్లు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్టు తెలిపారు. ఈమె వాలకం బట్టి భిక్షాటన చేసుకునే మహిళగా కనపడుతున్నదని తెలియజేశారు. మృతి చదిన మహిళ తెలుపు, నలుపు రంగు మచ్చులగల పంజాబీ డ్రెస్, గోధుమ రంగు స్వెటర్ ధరించిందని సూచించారు. ఈమెకు సంబంచిన సమాచారం ఎవరికైనా తెలిసినచో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ 8712659714 సంప్రదించగలరని పేర్కొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు అడ్డుకోవడం సరికాదు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరికీ సమానమేనని, కానీ ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మాణాన్ని అడ్డుకోవడం తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు సామాజిక కార్యకర్త, దళిత నాయకుడు బంగారు సాయిలు అన్నారు. బోధన్ మండలం భవానిపేట గ్రామంలో కొందరు కుల స్తులు విగ్రహాన్ని అడ్డుకోవడం తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నిజామాబాద్‌లో బుధవారం సామాజిక కార్యకర్త దళిత నాయకుడు బంగారు సాయిలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన్ మండలంలోని భవానీపేట గ్రామంలో 2015లోనే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేశామని, దీనికి సర్పంచ్, విడిసి సభ్యులు ఆధ్వర్యంలో తీర్మానం కూడా చేశామని ఆయన వెల్లడించారు. అయితే ప్రస్తుతం దీనిని అగ్రవర్ణాలకు చెందిన కమ్మకులస్తులు కొందరు హైకోర్ట్ ద్వారా తీసుకువచ్చి అడ్డుపడుతున్నారని ఆరోపించారు. అంబేద్కర్ అందరివాడని, దీనికి అందరు మద్దతు ఇవ్వాలని తెలిపారు. ఈ మేరకు సీపీకి విన్నవించామని తెలిపారు. ఆయన స్పందించి గ్రామానికి వచ్చి పరిశీలించి ఏర్పాటు చేసేలా కృషి చేస్తామని హామీఇచ్చారన్నారు. కార్యక్రమంలో అభ్యుదయ సోషల్ వర్కర్స్ నాయకులు, భవానిపేట మాజీ సర్పంచ్ లాలయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సఖి, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఒలంపియాడ్ స్టేట్ లెవెల్‌లో లిల్లీపుట్ పాఠశాల విద్యార్థుల సత్తా



విద్యార్థులను అభినందించిన పాఠశాల బృందం

నవతెలంగాణ-ఆర్మూర్

ఒలంపియాడ్ స్టేట్ లెవెల్లో పట్టణంలోని లిల్లీపుట్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్టేట్ లెవెల్లో నిర్వహించిన పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు ఉత్తీర్ణుల అయ్యారు. ఒలంపియాడ్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారు నిహిత, విజయేంద్ర, ఆదేశ్ సాయి, ప్రహర్ష సాయి, వరుణ్ తేజ, శ్రీలక్ష్మి అలీషాలను పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ, ప్రిన్సిపల్ దాసులు బుధవారం అభినందించారు. అనంతరం వారిని సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ మాట్లాడుతూ.. తమ పాఠశాలలోని ప్రతిఏటా స్టేట్ లెవెల్లో ఉత్తీర్ణులవుతున్నారని అందుకు చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ దాసు, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు తనిఖీ



మాట్లాడుతున్న ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని రాజరా జేశ్వరి నగర్ గ్రామ పంచా యతీ పరిధిలో కొనసాగు తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ బుధవారం తనిఖీ చేశారు. గ్రామ పరిధిలోని అటవీలో గల పరుపు బండ వద్ద కొనసాగుతున్న సమాంతర ఖండిత కందకాల పనులను ఆయన తనిఖీ చేశారు. కూలీల మస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు ఉపాధి కూలీలకు పని కల్పించేందుకు అవసరమైన పనులను గుర్తించాలన్నారు. వేసవి నుండి దాహార్తిని తీర్చుకునేందుకు పని ప్రదేశంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీటిని అందుబాటులో ఉంచాలని ఈజీఎస్ సిబ్బందికి సూచించారు. కూలీలు ఎండ నుండి సేద తీరేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. చేసిన పని కొలతల మేరకు కూలీలకు డబ్బులు అందేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ అశ్వపతి, మెట్లు, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

ఆలూర్‌లో జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం

నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూర్ మండల కేంద్రంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు ముక్కెర విజయ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్‌రెడ్డి ముఖ్య అతిథుడిగా పాల్గొని మాట్లాడారు. సమావేశం ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ పార్టీలో కుల, మత, వర్గ భేదాలను విడనాడి, ఐక్యంగా ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారా చంద్రమోహన్, దేగ పోశెట్టి, జితేందర్, ముత్యం రెడ్డి, చిన్నయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజి సర్పంచులు, మాజి ఎంపిటిసిలు,కాంగ్రేస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రెండు లక్షల రుణమాఫీ వర్తింపచేయాలి

- సొసైటీల్లో మహాజనసభలో

నవతెలంగాణ-రెంజల్/వర్ని/సిరికొండ

రెండు లక్షల రూపాయల పైనున్న రైతుల రుణమాఫీ వర్తింపచేయాలని మహాజనసభలో సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. బుధవారం మండలంలోని నీల సొసైటీ ఆధ్వర్యంలో మహాజనసభను నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ ఇమామ్ బేగ్ మాట్లాడుతూ.. రెండు లక్షల పైనున్న రైతుల రుణాలకు రుణమాఫీని వర్తింపజయాలని, ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని, సొసైటీ పరిధిలో చాలామంది రైతుల పేర్లలోనున్న తప్పులను సరిచేసి వారికి ప్రభుత్వ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పండించిన పంటకు బోనస్ ఇవ్వాలని, వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ తీర్మానం చేశారని ఆయన పేర్కొన్నారు. వీటి విషయంలో జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు తంబాకు చిన్న సాయిలు, నూనెల ఆకాష్, లాయక్ అలీ ఖాన్, మీర్జా అబ్బాస్ బైక్, రైతులు పాల్గొన్నారు.

రెంజల్ పిఎసిఎస్‌లో..

రెంజల్ ప్రాథమిక సహకార వ్యవసాయ పరపతి సంఘంలోని రైతులు దీర్ఘకాలిక రుణాలు వన్ టైం సెటిల్మెంట్ చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ మొయినోద్దీన్ స్పష్టం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని సొసైటీలో పాలకవర్గ సభ్యులతో మహాజన సభ నిర్వహించారు. రబి సీజన్లో పండించిన పంటలకు బోనస్ ప్రకటించాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు ఆసాని ప్రశాంత్, అగ్గు నారాయణ, బుడ్డోళ్ళ సాయిలు, ఖదీర్ పాషా, అంచ సుధాకర్, ఆయిటి చంద్రకళ, మన్నె సావిత్రి, సీఈఓ ఇంద్రసేన్, సిబ్బంది సాయి బాబా, మురళి కిషోర్, ఎల్ శ్రీనివాస్, సిహెచ్ హరీష్, ఇస్మాయిల్, రైతులు పాల్గొన్నారు.

చందూర్, జాకోరా సొసైటీల్లో సభలు..

వర్ని(చందూర్): మండల కేంద్రంలోని సొసైటీ ఆవరణలో చైర్మన్ ప్యారం ఆశోక్ యాదవ్ ఆధ్వర్యంలో మహాజన సభ నిర్వహిం చారు. సిఈఓ భూమయ్య ఈ ఆర్థిక సంవత్సరం వరకు సొసైటీలో కొనసాగిన జమ, ఖర్చులను చదివి వినిపించారు. వరి కొనుగోలుపై హమాలీలకు 14, లారీ బత్తా రూపాయి ఆమోదించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, మద్దూరి మాధవరెడ్డి, కోతోల్ల శ్రీనివాస్ రెడ్డి, జుకడి లక్ష్మి, మేడిపల్లి సాయిలు, రాథోడ్ భజన్ లాల్, నీరడి బాలయ్య, అంగోత్ శంకర్, సిఈఓ భూమయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.



రెంజల్: మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ ఇమామ్ బేగ్



వర్నిలో...

జాకోరా సొసైటీలో మహాజన సభ..

వర్ని మండలం జాకోరా గ్రామ ప్రాథమిక సహకార సంఘ మహాజన సభ బుధవారం సొసైటీ చైర్మన్ బర్దవల్ దశరథ్ ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ సభలో సి ఈ ఓ రామకష్ట ఏడాది పాటు జమ ఖర్చులను చదివి వినిపించారు. తదుపరి సొసైటీ డైరెక్టర్లలు అధ్యక్షులు గంగ కావేరి వడ్లకు బోనస్ ఇవ్వాలని తీర్మానించారు. దీర్ఘకాలిక రుణాలపై ఉన్న ఓటీఎస్ గడువు ఈ నెల 31 తేదికి ముగుస్తుందని ఈ స్కీమ్‌ను స్వద్వినియోగం చేసుకోవాలని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అబ్దుల్ గఫార్, డైరెక్టర్లు విషువర్ధన్ గౌడ్, కెంపుల సాయిలు, బంజ గంగారాం, చీమల చిన్న లక్ష్మయ్య, రమేష్‌గౌడ్, గద్దె హన్మండ్లు,పిట్ల సాయిలు, బోడోళ్ళ దశరథ్, బాలయ్య కలల్ గిరి, దత్తు,తదితరులు పాల్గొన్నారు.

ప్రతిరైతుకు రుణమాఫీ చేయాలి

- మహాజన సభలో తీర్మానం

నవతెలంగాణ-సిరికొండ



మాట్లాడుతున్న సిరికొండ సొసైటీ చైర్మన్ చెల్లం గంగాధర్

మండలంలోని సిరికొండ, తూంపల్లి, సొసైటీల్లో బుధవారం మహాజనసభ నిర్వహించారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేయాలని లేదంటే భవిష్యత్తులో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వస్తుందని రైతులు అన్నారు. అధికారుల, బ్యాంకుల తప్పిదాలతో చిన్నచిన్న పొరపాట్లతో రెండు లక్షల వరకు రుణమాఫీ కాని రైతులున్నారని, ఆ తప్పులను సరిదిద్ది వెంటనే రుణమాఫీ చేయాలని ఇరు సొసైటీల్లోని రైతులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. సిరికొండ సొసైటీ పరిధిలో ఇప్పటివరకు రుణమాఫీ కానీ రైతులు 296 మంది రైతులకు రూ.2.50 కోట్ల వరకు రుణమాఫీ కావాల్సింది ఉందని తెలిపారు. అదే విధంగా తూంపల్లి సొసైటీ పరిధిలో 17 మంది రైతులకు రూ.20 లక్షల వరకు రుణమాఫీ కావాల్సింది ఉందన తెలిపారు.



తూంపల్లి సొసైటీలో మాట్లాడుతున్న పలువురు

ముందుగా ఆయా సొసైటీల కార్యదర్శులు ఆదాయ వ్యయ నివేదికలను చదివి వినిపించారు. అనంతరం సొసైటీ చైర్మన్లు చెల్లం గంగాధర్, రాములు నాయక్ మాట్లాడారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మాత్రమే విక్ర యించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీటి సౌకర్యం ఎండ తగలకుండా గుడారాలు తదితర సౌకర్యాలను కల్పించాలని, ధరల పట్టికలను ఉంచాలని సిబ్బందికి సూచించారు. అదే విధంగా సొసైటీల్లో సస్పెన్స్ డబ్బులు తీసుకున్న సిబ్బంది దగ్గర నుండి రికవరీ చేసి బ్యాంకు ఖాతాలో జమ చేయాలని తీర్మానించారు. రైతులు రుణమాఫీ కాని వారు అధైర్యపడవద్దని త్వరలో వారికి రుణమాఫీ వచ్చే విధంగా తీర్మానాలను ఉన్నతాధికారులకు నివేదించాలని తీర్మానించారు. సొసైటీల్లో సభ్యత్వం చేసుకోని వారు సభ్యత్వం చేయించుకోవాలని తెలిపారు.

రైతులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సొసైటీ పరిధిలో ఉన్న గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభిం చాలని తీర్మానం చేయాలని, తక్షణమే రైతులందరికీ రుణమాఫీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని చైర్మన్‌ను కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సాయిరి నరసయ్య మొహమ్మద్ అబ్బాస్ డైరెక్టర్లు నరసింహారెడ్డి శ్రీలత, సంతోష్ రెడ్డి, రమేష్ గంగారెడ్డి, నాయుడు చిన్నారెడ్డి,బాబన్న, బాణావత్ యశోద, గడీల సుదా, బాణావత్ పొమాలు, లక్ష్మణ్ భీమయ్య, లక్ష్మీ, సావిత్రి, రూప్సింగ్, భూక్యా చందర్,ఆకుల రమేష్, కార్యదర్శులు మొట్టల గిరిరాజ్, మాలవత్ దేవిలాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలి

- మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మున్నూరు ప్రణయ్
- రాజీవ్ యువ వికాసం స్కీం ప్రారంభం
- నిరుద్యోగ యువతకు రూ.4లక్షలు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

రాజీవ్ వికాసం పథకానికి అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలని జక్రాన్‌పల్లి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మున్నూరు ప్రణయ్ కోరారు. బుధవారం పత్రిక ప్రకటనలు విడుదల చేశారు. రాజీవ్ యువ వికాస్ పథకాలు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన యువతకు రూ.4లక్షల ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేశారు.

ఆన్‌లైన్‌లో ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ..

యువతకు ఆర్థికంగా భరోసా కల్పించేందుకు ప్రారంభించిన రాజీవ్ యువ వికాస్ సంబంధించి దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఈనెల 17 నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జూన్ 2న లబ్ధిదారుల ఎంపిక..

పథకానికి సంబంధించి దరఖాస్తు ప్రక్రియ ఏప్రిల్ 5న ముగిసిన అనంతరం వాటిని పరిశీలించి లబ్దిదారులను ఎంపిక చేయనున్నారు. అధికారులు దీనిలో భాగంగా నిరుద్యోగ యువతకు 60 నుంచి 80 శాతం వరకు ప్రభుత్వం ద్వారా సబ్సిడీ ఇచ్చేలా ఈ పథకాన్ని రూపొందించారని సూచించారు. రాజీవ్ యువ వికాస్‌కి సంబంధించి ఎంపికైన లబ్దిదారులకు జూన్ 2న రాయితీ రుణాలను మంజూరు చేయడమే కాకుండా ఆదర్శంగా నిలిచేలా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం మార్గదర్శకంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.

రైల్వేగేట్ వద్ద మరమ్మతు పనులు

నవతెలంగాణ-ఎడపల్లి



మండల కేంద్రంలోని రైల్వేగేట్ మూసి వేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే గేట్ వద్ద బోధన్ నుంచి నిజామాబాద్ వెళ్లే రైలు పట్టాలు కుంగి పోవడంతో రైల్వే శాఖ అధికారులు మనమత్తులు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు. ఈనెల 26 నుంచి 28 వరకు రైల్వేగేట్ వద్ద మరమ్మతు పనులు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. భోదన్ నుంచి నిజామాబాద్, నిజామాబాద్ నుంచి భోదన్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు, ఇతర భారీ వాహనాలు, ద్విచక్ర వాహనదారులు వయా సాటపూర్‌గేట్ మీదుగా ఏఆర్‌క్యాంప్ అంబం(వై) గేటుకు చేరుకొని బోధన్‌కు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. బుధవారం ఉదయం రైల్వేగేట్ మూసివేయడంతో కొందరు ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. సాటపూర్ గేటు వద్ద ముందస్తు సూచికల బోర్డును ఏర్పాటు చేశారు. వాహనదారులు ఈనెల 28 సాయంత్రం వరకు పైన సూచించిన రూట్ మ్యాప్‌గా వెళ్లాలని రైల్వే శాఖ అధికారులు కోరారు.

మాస్‌ఏరియాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత

నవతెలంగాణ-కంఠేశ్వర్



డీఎంఅండ్‌హెచ్‌వోకు వినతి పత్రం అందజేత

జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాలలో పేద ప్రజలకు హెల్త్ క్యాంపులను నిర్వహించాలని జిల్లా కార్యదర్శి సుజాత కోరారు. బుధవారం ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో ఏవో రాజేశ్వర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ.. ఎండ తీవ్రత పెరగడం వల్ల ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని, అందువల్ల మాస్ ఏరియాలలో హెల్త్ క్యాంపు నిర్వహించాలని కోరారు. దొడ్డి కొమురయ్య నగర్, 80 క్వార్టర్స్, అంబేద్కర్ కాలనీ, బహుజన కాలనీ. తదితర ప్రాంతాల్లో పేదలు అనారోగ్యంతో బాధపడుతున్నారన్నారు. ఎండలకు వాంటింగ్స్, మోషన్స్, జ్వరం, కళ్లుతిరిగి పడిపోవడం లాంటివి ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అనిత, జిల్లా కమిటీ సభ్యులు వనజ, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా రోటరీ వార్షిక సదస్సు

నవతెలంగాణ-కంఠేశ్వర్



అట్టహాసంగా రోటరీ జిల్లా వార్షిక సదస్సు గత శని, ఆదివారాలలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఎంఎన్‌ఆర్ పుష్ప కన్వెన్షన్ హాల్ నందు అంగరంగ వైభవంగా రోటరీ జిల్లా 3150 గవర్నర్ శరత్ చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్టు క్లబ్ అధ్యక్షులు బిరెల్లి విజయరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ క్లబ్ నుంచి 35 మంది ప్రతినిధులు పాల్గొన్నట్టు తెలిపారు. జిల్లాలోని వివిధ క్లబ్‌ల నుంచి రోటేరియన్లు ఒకరితో ఒకరు కనెక్ట్ అవ్వడానికి అవకాశాలను అందిస్తుంది. అభ్యాసం, ప్రేరణ ద్వారా రోటరీ అంతర్జాతీయ, జిల్లా కార్యకలాపాలపై నవీకరణలతో సహా వివిధ రోటరీ అంశాలపై స్పీకర్లు, వర్క్‌షాప్‌లు చర్చలను కలిగి ఉంటుంది. గుర్తింపు, వేడుకతో క్లబ్‌లు, రోటేరియన్లు మొత్తం జిల్లా యొక్క విజయాలను గుర్తిస్తుంది. దృష్టి ప్రేరణలచే సేవ, సమాజ నాయకత్వంలో మరింత పాల్గొనడానికి రోటేరియన్లను ప్రేరేపిస్తుంది. రోటరీని ప్రోత్సహించడం అనేది ప్రపంచంలో రోటరీ ప్రభావం, వ్యాప్తిని ప్రదర్శిస్తుంది. బహుళ-రోజుల కార్యక్రమం రెండు రోజులు ఈ కాన్ఫరెన్స్ సాగినదని ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గౌరవనీయులు శ్రీ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారని తెలిపారు. ఈ వార్షిక సదస్సుకు నిజామాబాద్ క్లబ్ తరపున కార్యదర్శి గంగారెడ్డి, పిడిజి గౌతమ్, డాక్టర్ పిబి కృష్ణమూర్తి, డి.నరసింహారెడ్డి, ఎల్.గోపాల్‌రెడ్డి, ఆకుల అశోక్, జగదీశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎంను కలిసిన నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావును మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి, జోర్‌పూర్ రాము బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గజ్వేల్‌లోని ఎర్రవెల్లిలో గల కేసీఆర్ నివాసంలో కలిసి సన్మానించిన పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో బంధం రవితేజ, రోహిత్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కొత్త మోటర్లు ఏర్పాటు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ గ్రామంలో తాగునీటి బోర్ మోటర్ పనిచేయకపోవడంతో దానిని తొలగించి నూతన మోటర్‌ను బిగించి ప్రజలకు తాగునీటిని అందించనున్నట్టు గ్రామ కార్యదర్శి మహబూబ్ అలీ పేర్కొన్నారు. బోర్ మోటర్ పూర్తిగా కాలిపోవడంతో, మరో నాలుగు రోజుల్లో ఉగాది, రంజాన్ పండుగలను దృష్టిలో పెట్టుకొని, కొత్త మోటర్‌ను బిగించినట్టు ఆయన పేర్కొన్నారు. వేసవిలో తాగునీటి సమస్య రాకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి దాహార్తిని తీరుస్తున్నట్టు తెలిపారు.

జల్సాలకి అలవాటు పడి చోరీలు

- ఒకరి అరెస్ట్
- మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన నార్త్ రూరల్ సర్కల్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాస్

నవతెలంగాణ-కంఠేశ్వర్

చోరీలకు పాల్పడుతున్న ఒకరిని ఐదో టౌన్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాస్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. నందిపేట్ మండలంలోని కసబ్ గల్లీకి చెందిన షేక్ అహ్మద్ మేస్త్రీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. గతంలో అతను కొంతకాలం గాజులను చుట్టుప్రక్కల ఏరియాలలో అమ్ముతు జీవించేవాడు. ఆ పని చేయగా వచ్చిన డబ్బులు అతని కుటుంబ అవసరాలకు, జల్సాలకు సరిపోకపోవడం వలన మోటార్ సైకిల్ లను దొంగతనం చేసి వాటిని మహారాష్ట్రలో, చుట్టుప్రక్కల ఏరియాల్లోలో అమ్మి వేసి వచ్చిన డబ్బులను జల్సాలకు వాడుకోవాలని అనుకున్నాడు. అదే క్రమంలో వాహనాలను దొంగిలించి వచ్చిన డబ్బుతో జల్సాలు చేసేవాడు. ఈ క్రమంలో నాగారంలోని బ్రాహ్మిన్ కాలనీకి చెందిన లాడేవాడ్ లక్ష్మీకాంత్ ఈనెల 25న తన ఆటో ఎవరో దొంగిలించారని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో భాగంగా సీసీ టీవీలను పరిశీలించగా నిందితుడిని గుర్తించారు. నిందితుడిని నగరంలోని న్యాల్కల్ ఎక్స్ రోడ్డులోని రేడియో స్టేషన్ వద్ద ఐదో టౌన్ ఎస్ఐ ఎం.గంగాధర్ అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి మూడు ద్వి చక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు ఛేధించిన ఐదో టౌన్ ఎస్ఐ ఎం. గంగాధర్, సిబ్బందిని నార్త్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాస్ అభినందిచారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం | మార్చి 27, 2025 | www.navatelangana.com

వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

- మండల వ్యవసాయ అధికారిని రమ్యశ్రీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వ్యవసాయ యాంత్రికీకరణ పథకంలో భాగంగా సబ్సిడీపై అందించే వ్యవసాయ పనిముట్ల కోసం మహిళా రైతుల దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని రమ్యశ్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళ రైతులకు సబ్సిడీపై మండలానికి కేటాయించిన వ్యవసాయ పనిముట్ల వివరాలను ఆమె వెల్లడించారు. 5 పవర్ ఆపరేటర్ స్ప్రేయర్స్, 5 బ్యాటరీ స్ప్రేయర్స్, 2 రోటవేటర్లు, 3 ట్రాక్టర్ ద్వారా నడిపే ఇంప్లిమెంట్స్ (కల్టివేటర్స్/కేజ్ వీల్స్) వచ్చినట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళా రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకోవడానికి అప్లికేషన్ ఫారం, ఆధార్ కార్డ్ జిరాక్స్, పట్టా పాస్ బుక్ జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో లతో అట్టి దరఖాస్తు ఫారంను మండల కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం(రైతువేదిక) అందజేయాలని ఏవో రమ్యశ్రీ సూచించారు.

చలివేంద్రం ప్రారంభించిన డిఎల్‌పిఓ

నవతెలంగాణ-వర్ని



గ్రామ ప్రజలకు, పంచాయతీకి దగ్గరగా ఉన్నా వార సంతకు వచ్చే ప్రజల దాహం తీర్చేందుకు పంచాయతీ కార్యాలయం నుంచి ఏర్పాటు చేసిన చలివేంద్రంను డిఎల్‌పిఓ నాగరాజు, ఎంపీడీఓ నీలావతి బుధవారం ప్రారంభించారు. తదుపరి ఆయన ఎల్ ఆర్ ఎస్ పక్రియ ను పూర్తి చేయాలని పంచాయతీ సెక్రటరీకి తెలిపారు. పంచాయతీ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ట్యాక్స్ లు కూడా వసూలు చేసి గ్రామ సమస్యలు తీర్చాలని అన్నారు. 100శాతం పన్నులు వసూలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ మధురిమ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



మంత్రి సీతక్కద్వారా అవార్డు అందుకుంటున్న పీడీ సాయాగౌడ్

స్త్రీ నిధిలో బెస్ట్ ఫర్ఫార్మెన్స్ అవార్డు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

స్త్రీ నిధి యొక్క 12వ సర్వసభ్య సమావేశం హైదరాబాదులో నిర్వహించారు. అందులో నిజామబాద్ జిల్లా 2023 -24 సంవత్సరానికి బెస్ట్ ఫర్ఫార్మెన్స్ అవార్డు దక్కించుకుంది. పంచాయతీ రాజ్ శాఖ మినిస్టర్ ధనసరి అనసూయ సీతక్క, దివ్య దేవరాజన్ - సేర్ఫ్ సీఈఓ, స్త్రీ నిధి ఎండి విద్యాసాగర్ చేతుల మీదుగా నిజామబాద్ జిల్లా డిఆర్డిఓ డిఆర్డిఏ అధికారి సాయగౌడ్ అవార్డును అందుకున్నారు. జిల్లా సిబ్బంది కృషి వల్ల వరుసగా ప్రతి సంవత్సరవం మంచి పెర్ఫార్మన్స్ కనబరుస్తూ అన్ని జిల్లాల కంటే ముందు వరుసలో ఉంటూ ప్రతి సంవత్సరం బెస్ట్ అవార్డు దక్కించుకుంటున్నట్టు డిఆర్‌డిఓ సాయాగౌడ్ తెలిపారు.

ధాన్యం సేకరణ పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రైతుల ప్రయోజనార్థం జిల్లాలో యాసంగి సీజన్ కు సంబంధించిన వరి ధాన్యం సేకరణ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరిపేందుకు వీలుగా జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయాలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు కంట్రోల్ రూమ్ 08462-220183 నెంబర్ కు సంప్రదించి ఫిర్యాదులు, సలహాలు, సూచనలు అందించవచ్చని సూచించారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు కంట్రోల్ రూమ్ పని చేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి పూర్తి స్థాయి మద్దతు ధర పొందాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు రైతులకు హితవు పలికారు. కాగా, రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లు 180042500333 / 1967 లను కూడా సంప్రదించవచ్చని సూచించారు.

తై బజార్ వేలం- వాయిదా

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో తై బజార్ వేలం కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామానికి చెందిన శ్రీనివాస్ 3 లక్షల 50 వేల 100 రూపాయలకు దక్కించుకున్నట్లు తెలిపారు. అలాగే బస్వాపూర్ గ్రామంలో తై బజార్ వేలం వేయగా ప్రభుత్వం నిర్ణయించిన రానందున వేలంపాట వాయిదా వేసినట్లు పంచాయతీ కార్యదర్శి దయాకర్ రెడ్డి తెలిపారు.

పీహెచ్‌సీ సబ్ సెంటర్ పనులు పరిశీల

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో నిర్మిస్తున్న పీహెచ్సీ సబ్ సెంటర్ పనులను డిపిఓ పద్మజ పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు త్వరగా పూర్తిచేసి గ్రామ ప్రజలకు ఆరోగ్య కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ పరిశీలనలో డిపిఓ వెంట మెడికల్ అధికారి యేమిమా, హెచ్ ఈ ఓ వెంకటరమణ, ఎం ఎల్ పి హెచ్ అమిత, ఏఎన్ఎం మాధవి, ఆశా కార్యకర్తలు కీర్తి, సంగీత, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణం పనుల పరిశీలన

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని సంతాయి పేట్ గ్రామంలో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణం పనులను బుధవారం ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ పరిశీలించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద 10 లక్షల రూపాయలతో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణం పనులు నాణ్యతతో కూడిన పనులు చేయాలని సూచించారు. నిర్మాణం పూర్తయిన మరుసటి రోజు నుండి నిత్యం వాటర్ క్యూరింగ్ చేయించేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మార్కౌట్

నవతెలంగాణ-తాడ్వాయి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మార్కౌట్ చేసినట్లు ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ బుధవారం తెలిపారు. పైలెట్ గ్రామంగా ఎంపికైన సంతాయి పేట్ గ్రామంలో ఇండ్లు లేని నాలుగు నిరుపేద కుటుంబాలను గుర్తించి సీఈవో చందర్ నాయక్ ఇండ్లు నిర్మించుకునేందుకు మార్కౌట్స్ చేయించారని తెలిపారు. నాణ్యతతో కూడిననిర్మాణం పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సవిత రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకంటి వెంకటరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

డ్రంకన్ డ్రైవ్‌లో 7గురికి జైలు శిక్ష

10 మందికి జరిమాన

నవతెలంగాణ-కంఠేశ్వర్

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 7గురికి జైలు శిక్ష పడిందని, 10 మందికి జరిమానా విధించినట్టు నిజామాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రసాద్ బుధవారం తెలిపారు. ట్రాఫిక్ సిఐ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 17 మందికి ట్రాఫిక్ ఏసిపి టి.నారాయణ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి.ప్రసాద్ బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సెలింగ్ అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ ముందర హాజరుపరచగా 10 మందికి రూ.14 వేలు జరిమాన విధించి, మరో ఏడుగురికి జైలు శిక్ష విధించారని సిఐ తెలిపారు.

సీజ్ చేసిన అసైన్డ్ భూమిలో ఎల్ఆర్ఎస్ తీసుకోవద్దు

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలోని సర్వే నంబర్ 390/3 లో 2.5 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమి ఉందని, ఆ భూమిని గతంలో రెవిన్యూ అధికారులు సీజ్ చేసినట్లు ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన దాసరి నరేష్ బుధవారం తహశీల్దార్ గజానన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం తహశీల్దార్ కు రాతపూర్వకంగా వినతిపత్రంను సమర్పించారు. భూ కబ్జాదారుల కన్ను ఆ భూమిపై ఉండడంతో 2014 లో ఆ భూమిని అధికారులు సీజ్ చేశారని వివరించారు. సీజ్ చేసిన అసైన్డ్ భూమిలో ఎల్ఆర్ఎస్ తీసుకోవద్దని కోరారు. భూమిపై విచారణ జరిపి మండలానికి మంజూరైన ప్రభుత్వ ఆసుపత్రిని ఇక్కడే నిర్మాణం చేపట్టేలా ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు..

మండల సమాఖ్య స్త్రీ నిధి సంస్థ మేనేజర్‌కు అవార్డు

మంత్రి సీతక్క చేతులమీదుగా అవార్డు అందుకున్న 'స్త్రీ నిధి' మేనేజర్

నవతెలంగాణ-ముప్కాల్

హైదరాబాద్‌లో 'స్త్రీ నిధి' 12వ సర్వసభ సమావేశం నిర్వహించారు. ముప్కాల్ మండల సమాఖ్య స్త్రీ నిధి సంస్థ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న మురళి కృష్ణ రాష్ట్ర స్థాయి ఉత్తమ మేనేజర్‌గా బెస్ట్ ఫార్మామెన్స్ అవార్డును తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క చేతుల మీదుగా బుధవారం అవార్డును అందుకున్నట్లు ముప్కాల్ ఏపీఎం ప్రసాద్ రావ్ తెలిపారు. ఈ సందర్భంగా ముప్కాల్ మహిళా సమాఖ్య స్త్రీ నిధి తరపున సీసీఎస్, వివోఏలు తదితరులు సంస్థ మేనేజర్ మురళి కృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..



అవార్డు అందుకుంటున్నస్త్రీనిధి మేనేజర్

ప్రభు స్వామి ఆలయ వద్ద ఎడ్లబండ్ల ప్రదర్శన

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని అయ్యపల్లి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉన్న ప్రభు స్వామి దేవాలయం వద్ద బుధవారం సాయంత్రం ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించారు. ప్రభు స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం అయ్యపల్లి శెట్టిపల్లి పరమల్ల తో పాటు ఇతర గ్రామాలకు చెందిన గిరిజనులు తదితరులు ఎడ్ల పనులను అలంకరించి ఆలయం చుట్టూ ఐదు సార్లు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుతున్నారు. కాగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టారు.

తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండల తహసీల్దార్ సురేష్‌ను మండల బీజేపీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బొల్లారం క్రాంతి కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు మహారాజుల మురళి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జక్సని దత్తు రాములు, మండల ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ , ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ఆంధ్యాల ఉదేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు రజనీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి దురుశెట్టి రవి, లింగంపేట పట్టణ అధ్యక్షులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

సబ్ రిజిస్టర్ మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్



ఎల్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియపై 25శాతం రాయితీ ప్రభుత్వం కల్పిస్తుందని, మార్చి 31 తేదీ చివరి తేదీ అని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సబ్ రిజిస్ట్రార్ మహేందర్ రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మాట్లాడుతూ. ఇప్పటివరకు దాదాపు 50 వరకు డాక్యుమెంట్లను ఎల్ఆర్ఎస్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాం..

నవతెలంగాణ-ఆర్మూర్

ఇటీవల కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజా నరేందర్ అన్నారు. పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఏసీ పి వెంకటేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. బండి సంజయ్ కెసిఆర్ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మీరా శ్రావణ్, అగ్గు క్రాంతి, పృథ్వీరాజ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తిపన్ను వడ్డీపై 90శాతం రాయితీ

- అసెంబ్లీ సమావేశాల్లో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ డిమాండ్
- మరుసటి రోజే జీవో విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- 90శాతం వడ్డీ మాఫీపై రాయితీ ఇస్తామంటూ బల్దియా ప్రకటన విడుదల

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



ఆస్తి పన్ను బకాయిలపై గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (వన్ టైం సెటిల్మెంట్) ద్వారా ఆస్తిపన్ను బకాయిలపై 90శాతం వడ్డీ మాఫీ కల్పిస్తూ, ఇచ్చిన వెసులుబాటు తెలంగాణలో ఉన్న 13 మునిసిపల్ కార్పొరేషన్లకు కూడా కల్పించాలని ఈనెల 24న అసెంబ్లీ సమావేశాల్లో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ డిమాండ్ చేశారు. దీని ద్వారా మున్సిపల్ కార్పొరేషన్లు ఆదాయాన్ని పెంచుకోవచ్చని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తూ మునిసిపల్ కార్పొరేషన్లకు వన్ టైం సెటిల్మెంట్ కింద ఆస్థి పన్ను బకాయిలపై 90శాతం వడ్డీ మీద రాయితీ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఈనెల 25 జీఓ విడుదల చేసింది. ఈమేరకు నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్ ఈనెల 31 లోపు కట్టే వారికి ఆస్థి పన్ను వడ్డీ పై 90శాతం వడ్డీ రాయితీ ఉంటుందని ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో మున్సిపల్ కార్పొరేషన్లో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కారం అయ్యేల గళం వినిపించడం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా కోర్టు బార్ అసోసియేషన్‌కు

వాటర్ డిస్పెన్సర్లు అందజేత

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ హాల్‌లో వాటర్ డిస్పెన్సర్లను జిల్లా జడ్జి సునీతా కుంచాలతో కలిసి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్‌తో కలిసి బుధవారం ప్రా రంభించారు. అనంతరం జిల్లా జడ్జి సునీతా కుంచాల మాట్లాడుతూ.. న్యాయవాది బాబు వాటర్ డిస్పెన్సర్స్ అధించడం అభినదనీయమ అన్నారు. కక్షిదారులు న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. న్యాయవాది జేవిఆర్ బాబు తన తండ్రి లక్ష్మీరాజ్యం(పూర్వ న్యాయవాది) తల్లి అనసూయ జ్ఞాపకార్థం జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ కి నాలుగు వాటర్ డిస్పెన్సర్ డొనేట్ చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ న్యాయవాది జెవిఆర్ బాబుకు అభినందనలు తెలియజేశారు కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి వసంత్ రావు, న్యాయవాది జేవీఆర్ బాబు, చార్టెడ్ అకౌంటెంట్ సవిత, సీనియర్ అడ్వకేట్స్ ఆర్.జగదీశ్వర్ రావు, కిరణ్ కుమార్ గౌడ్, ఆర్ రాజలింగం, కృపాకర్ రెడ్డి, రాజ్‌కుమార్ సుబేదార్, విశ్వక్ సేవ్ తదితరులు పాల్గొన్నారు.



డిస్పెనర్లు ప్రారంభిస్తున్న జిల్లా జడ్జి సునీత కుంచాల

'ఉపాధి'లో లోపాలు జరగనీయొద్దు

- సామాజిక తనిఖీ సమావేశంలో ఏపీడి వామన్ రావు

నవతెలంగాణ-మద్నూర్

ఉపాధి హామీ పనుల్లో లోపాలు జరగకుండా పకడ్బందీగా విధులు నిర్వహించాలని ఏపిడి వామన్ రావు ఫీల్డ్ అసిస్టెంట్లకు టెక్నికల్ అసిస్టెంట్లకు ఆదేశించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 15వ సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని ఎంపీడీవో పి రాణి అధ్యక్షతన నిర్వహించారు. ఏపీడి ఓసి ఏవివో ఎస్ ఆర్ హాజరు కాగా స్థానిక మండల ఎంపీఓ, ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీల వారీగా సామాజిక తనిఖీ నిర్వహించారు. పనుల్లో జరిగిన లోపాలు బయటకు వచ్చాయి. వాటిపై సమగ్రంగా విచారణ చేపట్టనున్నట్టు తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఓసి రాఘవన్, ఎస్ ఆర్ పి మహేశ్వర్, ఏవిఓ ప్రశాంత్, ఎంపీడీవో పి రాణి, ఎంపీవో వెంకట నరసయ్య, ఏపీవో పద్మ, పంచాయతీ సెక్రటరీలు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని తాళ్ళరాంపూర్ గ్రామానికి, ఎన్ఆర్ఈజీఎస్ కింద వచ్చిన 15 లక్షల రూపాయల నిధులతో గ్రామంలో అవసరం ఉన్న చోట బుధవారం కాంగ్రెస్ నాయకులు సీసీ రోడ్ల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సోమ దేవరెడ్డి మాట్లాడుతూ... మా గ్రామంలో నూతనంగా నిర్మించబోయే సీసీ రోడ్లకు నిధుల వచ్చేలా చొరవ తీసుకున్న నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు, బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. కార్యక్రమంలో బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడేం గంగాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు రామగౌడ్, బెజ్జారం భాను, దిబ్బ సుదర్శన్, శ్రీను, ప్రభాకర్, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

ముగిసిన ఇందూరు తిరుమల బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-మోపాల్



మండలంలోని నర్సింపల్లి గ్రామంలో గల ఇందూరు తిరుమల పుణ్యక్షేత్రంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు మూల విరాట్‌కు ఉత్సవానంతర స్నపన సేవతో బ్రహ్మోత్సవాలను ముగించారు. ఏడు రోజుల పాటు ఎంతో వేడుకగా జరిగిన ఇందూరు తిరుమల బ్రహ్మోత్సవాలు బుధవారంతో ముగిశాయి. యజ్ఞాచార్యులు అర్చక స్వాములు వేద పండితులు 108 కళశాల్లో గంగనీటిని తీసుకొచ్చి స్వామి వారికి ఉత్సవానంతర అభిషేకం చేసి బ్రహ్మోత్సవాలను ముగించారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళా శాసనములతో శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవానాథ జీయరు స్వామి వారి పర్యవేక్షణలో ఆచార్య గంగోత్రి రామానుజ దాస్ స్వామి వారి ఆశీస్సులతో బ్రహ్మోత్సవాలు పరిపూర్ణం అయ్యాయి అని ఆలయ ధర్మకర్త శ్రీ నరసింహ రెడ్డి తెలిపారు. గ్రామ ప్రజల సహకారం మరువలేనిది అని అలాగే బ్రహ్మోత్సవాల్లో నర్సింగ్ పల్లి గ్రామస్తులతో పాటు జిల్లా నలు మూలల నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడంతో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి అని తెలిపారు. వచ్చే సంవత్సరం బ్రహ్మోత్సవాలు 12వ కాబట్టి పెద్ద వేడుకగా నిర్వహిస్తామని నరసింహ రెడ్డి తెలిపారు. నేటి ముగింపు పూజా కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తలు దిల్ రాజు దంపతులు నర్సింహారెడ్డి దంపతులు, విజయసింహా రెడ్డి దంపతులు, నర్సారెడ్డి, నరాల సుధాకర్, పృథ్వీ, నరేందర్, మురళి, యాజ్ఞాచార్యులు శిఖామణి ఆచార్యులు, సత్యన్నారాయణాచార్యులు,, రోహిత్ కుమారాచార్యులు, శ్రీకర్ కుమారాచార్యులు విజయ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.